సంపుటం 11 సంచిక 265 స్థాపితము 1925 రిజిష్టరు నెం H నం 15

గోలకొండపత్రిక

100896

హైద్రాబాద్ 23-8-1958 శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడి ఎం ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

వ్యాపారుల లఘుపరిశ్రమల్ని నెలకొల్పాలి

హైదరాబాద్, ఆగస్టు 22. గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేటిసాయింత్రం రిట్జిహోటల్ లో ఆంధ్రవాణిజ్య మండలి 30 వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ సాధ్యమైనన్ని ఎక్కువ లఘు మరియు కుటీరపరిశ్రమల్ని నెలకొల్పడానికి తమ డబ్బు నిర్వహణశక్తి, విజ్ఞానాల్ని సమీకరించుకోవాలని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. జాతీయ సంపదను పెంపొందించి, ఆదాయం సమపంపిణీని సాధించడానికి లఘుపరిశ్రమల అభివృద్ధియే శరణ్యమని గవర్నర్ అన్నారు. మండలి ఉపాధ్యక్షుడు శ్రీ దండు పెంటయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

ఔరంగాబాద్‌కు ప్రధాని నెహ్రూ ప్రయాణం

నేడే మరాట్వాడా విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం

బొంబాయి, ఆగస్టు 22: ప్రధాని నెహ్రూ ఢిల్లీ నుండి విమానంలో నేటి సాయంత్రం 6 గంటలకు యిక్కడికివచ్చి రాత్రి 8 గంటలకు వి. టి. స్టేషన్‌లో ఎయిర్ కండిషన్డు పెట్టెఎక్కి నాగపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఔరంగాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట గవర్నర్ శ్రీ ప్రకాశ, ముఖ్యమంత్రి చ్యవన్ ఉన్నారు. విమానాశ్రయంలోనూ, రైల్వేస్టేషన్‌లోనూ వేలాది ప్రజలాయనకు స్వాగతమిచ్చారు. రైలు స్టేషన్‌లో నెహ్రూవేతినిస్పృశించవచ్చిన ఒకయువకుని పోలీసులు తీసుకొని వెళ్ళారు. ఔరంగాబాద్‌లో నెహ్రూ రేపు మరాట్వాడా విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణకు అమెరికా నిర్ణయం

'నేను కోరేతీరులో సంబంధాలు లేవు'

నెహ్రూ, పంత్‌లతో చర్చల అనంతరం శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

"ప్రస్తుతానికి మాకూ కేంద్ర ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలు నేనుకోరే తీరులోలేనట్లు కనిపిస్తున్నా"యని యీవేళ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ విలేఖరుల గోష్ఠిలో అన్నారు, ఈరిమార్కును వివరించ నిరాకరిస్తూ ఆయన కేరళలో గవర్నర్ పాలన పెట్టేందుకు కేంద్రం తలపోస్తున్నట్లు తనకు అభిప్రాయం కలగలేదని కూడా అన్నారు.

కేరళ ప్రభుత్వంపై కావింపబడిన ఆరోపణలనుగురించి నిష్పాక్షిక విచారణ జరిపించేందుకు ప్రధాని సుముఖంగా ఉన్నట్లు తోచలేదని శ్రీనంబూద్రిపాద్ పేర్కొంటూ కేరళ ప్రభుత్వం మాత్రం ఇటీవలి విద్యార్థి ఉద్యమం, దాని కారణాలు, దాని వెనుక గల శక్తులు మున్నగు అంశాలపై విచారణ జరిపించడానికి సిద్ధంగానే ఉందన్నారు.

గడచిన పదహారు నెలల అనుభవాన్ని బట్టి కేరళప్రభుత్వ పోలీసువిధానం మారుతుందా అన్న ప్రశ్నకు ఆయన లేదని జవాబిచ్చారు. ఈ నెలలో ప్రధానినెహ్రూ కేరళ పరిస్థితులమీద విలేఖరుల గోష్ఠిలో ప్రకటన కావించిన తరువాత కేరళ పరిస్థితులు బాగుపడ్డాయా అన్న ప్రశ్నకు కూడా ఆయన లేదనేజవాబిచ్చారు.

అఖిలపక్ష సమావేశం

కొందరు సూచించినట్లు మిశ్రమమంత్రివర్గం యేర్పాటు చేయడమనేఅంశమే రాదనీ శాంతి పరిస్థితులు అనుకూలించినప్పుడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు కావించబడవచ్చునని శ్రీ నంబూద్రిపాద్ నేడు పేర్కొన్నారు.

ఆరోపణ లెందుకు వస్తున్నాయి?

కేరళ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు లోపిస్తున్నాయనీ అరెస్టులు, విడుదలలు, కేసుల ఉపసంహరణల విషయంలో కేరళప్రభుత్వం పక్షపాతం చూపుతున్నదనీ ఎందుకారోపణలు వస్తున్నాయి? ఈ ఆరోపణలు మిగతా రాష్ట్రాలలోని ప్రభుత్వాలపై లేవెందుకు అని ఒకవిలేఖరి ప్రశ్నించారు- ఇందుకు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇలా జవాబిచ్చారు:

"అసలు శాంతిభద్రతలు లోపించాయన్న ఆరోపణను మేము పదవి స్వీకరించినవాడే మాజీ కాంగ్రెసు కార్యదర్శి శ్రీమన్నారాయణ ప్రారంభించారు. దురదృష్ట వశాత్తు కేరళలో సాధారణ కేసుల్నికూడా పెద్ద రాజకీయస్థాయికి తీసుకువచ్చి చిత్రించడం అలవాటయి పోయింది ఇంతేకాక కేరళలో ప్రభుత్వం మేము పదవికి వచ్చినప్పటిమధ్య జరిగిన మార్పు పట్ల సుప్రాధ్యావంతో ఆలోచించడంమానివేసింది. తీవ్ర పరిస్థితి సంభవించేట్లు, కొట్లాటలు జరిగేట్లు, భద్రతా పరిస్థితి లోపించిందని ఆరోపించగల వాతావరణం లభించేట్లు పైపెచ్చు కృషి చేసింది. అందుకని కనీసం కేంద్రంలోకాన్నయినా వారు అభ్యర్థించవచ్చు. వారలా చేస్తారో చెయ్యరో నాకు తెలియదు.

ప్రశ్న: కారణాలేవైనా శాంతి భద్రతలకు లోపంకలిగిందని ఒప్పుకుంటారా?

నంబూద్రిపాద్ కొందరు శాంతి భద్రతలు లోపించాయనుకుంటే నేనేమిచేసేది! సహేతుకమైన జవాబు మాత్రం ఇవ్వగలను:

ప్రశ్న: అదిమాత్రం తీవ్ర పరిస్థితి కాదా?

జవాబు: అందరూ కలిసి జాగ్రత్తగా ఆలోచించాల్సిన పరిస్థితి మాత్రమే.

ప్రశ్న: అయితే ఎలా ఎదుర్కోదలిచారు?

జవాబు: ప్రభుత్వం ఎలా చర్యలు తీసుకోగలదో అలాగే తీసుకుంటాం. కాని రాజకీయంగామాత్రం అందరూ తీవ్ర వాతావరణం పర్పడకుండా తోడ్పడడానికి వీలైన చర్యలు గైకొనాలి.

కొత్త పుస్తకాలు

కొత్తపాఠ్య పుస్తకాల్ని ఎందుకు ముద్రిస్తున్నారు, వాటి ద్వారా కమ్యూనిజాన్ని విద్యార్థులకు నేర్పడానికేనా అని ఒకరు ప్రశ్నించగా కాదనీ మునుపు ప్రయివేటు వ్యాపారస్తులు పుస్తకాలు ముద్రించేవారనీ ఇప్పుడు ప్రభుత్వమే చేపట్టిందనీ నంబూద్రిపాద్ అన్నారు. పాఠ్యగ్రంథాల్లో సోవియట్ విద్యామంత్రి లేఖపాఠ్యభాగం గా ఉన్నమాట నిజంకావచ్చుగాని అది అభ్యంతరం కాదనీ ఎందుకంటే 1952 నుండి సోవియట్ యూనియన్‌ను గురించి పాఠ్యభాగం ఉంటున్నదనీ ఆయన పేర్కొన్నారు. (యు.పి.ఐ.)

అరబ్ తీర్మానానికి ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవ ఆమోదం

నిర్నిబద్ధంగా జనరల్ అసెంబ్లీ సమావేశం వాయిదా

వివేకం, సమైక్య సహకార దృక్పథాల్ని చూపించినందుకు అరబ్ రాజ్యాలకు అన్నిదేశాల అభినందనలు

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 22

లెబనాన్, జోర్డాన్‌లనుండి అమెరికా, బ్రిటన్‌లు తమ దళాలను ఉపసంహరించేందుకు అనువుగా ఆయారాజ్యాలతో మంతనాలు జరుపాల్సిందిగా సమితి ప్రధానకార్యదర్శి హామర్షెల్డును కోరుతూ అరబ్ రాజ్యాలు తయారుచేసిన మధ్యప్రాచ్య పరిష్కార తీర్మానం గతరాత్రి సమితి ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. మొత్తం 81 రాజ్యాలకు 80 రాజ్యాలు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాయి; డొమినికన్ రిపబ్లిక్ హాజరుకాలేదు.

ఈ తీర్మానం ఆమోదింపబడిన తరువాత ఆగస్టు 8 నుండి సాగుతున్న ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్నిబద్ధంగా వాయిదా పడింది.

అమెరికా స్టేటు సెక్రెటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ అరబ్ తీర్మానాన్ని బలపరుస్తూ అందలి అంశాలు అమలు జరిగితే సమస్యలన్నీ తీరుతాయన్నారు రష్యాప్రతినిధి ఆండ్రీగ్రోమికోకూడా తీర్మానాన్ని బలపరచి సత్వరమే విదేశీ సేనల ఉపసంహరణకు సమితి కార్యదర్శి ప్రయత్నాలుకావించాలన్నాడు వెంటనే బ్రిటిష్ ప్రతినిధి సెల్విన్ లాయిడ్ ప్రసంగిస్తూ యీ తీర్మానం జోర్డాన్‌కు క్రొత్త బలమిచ్చిందనీ వీలు వెంబడి బ్రిటిష్ సేనలు జోర్డాన్‌నుండి వైదొలుగుతాయనీ అన్నాడు.

నిన్నరాత్రి ఈతీర్మానంపై ప్రసంగించిన ప్రతివారూ అరబ్ రాజ్యాలు చూపిన సహకార సమైక్యతా భావాల్ని ప్రశంసించారు.

జపాన్ ప్రతినిధి ఆషిరో ఫుజియామా అరబ్ తీర్మానంలోని అంశాలకు తాను చర్చ సందర్భంగా కావించిన ప్రసంగంలోని అంశాలకు తేడా లేదన్నాడు. మధ్యప్రాచ్య సమస్యల సంపూర్ణ పరిష్కారం దీనివల్ల సాధ్యం కాగలదనిఆశించాడు. ఫిలిప్పీన్స్ ప్రతినిధి కార్‌లోస్ రొములో తీర్మానాన్ని అభినందిస్తూ 26 సంవత్సరాల క్రితం లీగాఫ్ నేషన్స్‌కు చావుదెబ్బ అయిన ఇతియోపియా సమస్య ఇటువంటిదేనని ప్రస్తావించాడు.

అరబ్ రాజ్యాలు కలిసి తీర్మానం తయారుచేసిన తరువాత అసెంబ్లీలో మొదటగా ప్రసంగించిన వ్యక్తి ఆఫ్రికా రాజ్యాల (మొత్తం28) వర్గం అధ్యక్షుడు సర్ క్లాడీ కొరియా. ఈ తీర్మాన చరిత్ర సమితి చరిత్రలో శాశ్వతంగా ఉండగలదని ఆతడు అన్నాడు.

కమ్యూనిస్టు చైనా సమస్య

అరబ్ తీర్మానం ఫలితంగా యేర్పడిన సమైక్యత, సమితి సమావేశం మరికొంత సేపటికి వాయిదా పడుతుందనగా రష్యాప్రతినిధి సొబొలోవ్ సమితిలో కమ్యూనిస్టుచైనా సభ్యత్వ సమస్యను లేవనెత్తడంతో భగ్నమయింది. ఆతనికి అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్‌లాడ్జు జవాబిస్తూ పంచరాజ్యాలు చైనాను దురాక్రమణదారుగా పేర్కొన్నాయి కనుక సమితి సభ్యత్వానికి అర్హతలభించదని పేర్కొంటూ ప్రత్యేకంగా హంగెరి సంఘటనల్ని ప్రస్తావించి రష్యా విధానాన్ని ఖండించాడు. సిలోన్, బర్మా ప్రతినిధులు కమ్యూనిస్టుచైనా సభ్యత్వాన్ని బలపరచగా ఫార్మోజా ప్రతినిధి టింగ్‌ఫూసియాన్ ఆవాలించాడు.

అరబ్ తీర్మానం కనుక ఆమోదింపబడే పక్షంలో నార్వేతీర్మానం ఓటింగుకు గైకొన నక్కరలేదని నార్వే ప్రతినిధి హాన్స్‌సంజన్ (నార్వే విదేశాంగ శాఖ కార్యదర్శి) అన్నాడు.

డల్లెస్ మాట్లాడుతూ నార్వే ఆధ్వర్యాన తయారైన 7 రాజ్యాల తీర్మానంలోని ప్రధానాంశాలన్నీ అరబ్ తీర్మానంలో ఉన్నాయనీ అరబ్ రాజ్యాలు కలిసికట్టుగా యీ తీర్మానం తయారుచేసినందుకు సంతసిస్తున్నాననీ అన్నాడు- తీర్మానాలవల్ల లాభంలేదనీ మధ్యప్రాచ్యదేశాలు విజ్ఞతకనబరచి తమ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి అవకాశం కల్పించాలనీ డల్లెస్ కోరాడు. సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో యీ తీర్మానాన్ని అమెరికా, బ్రిటన్లు అమలు పరచాలని కోరాడు అరబ్ తీర్మానం దృష్ట్యా రష్యా తీర్మానంపై ఓటింగ్ అక్కరలేదని ఆతడన్నాడు.

నెదర్లాండ్స్, ఇండియా, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా, బెల్జియం, ఎల్ సెల్వడార్, యుగోస్లావియా, చెకోస్లావేకియా, గ్రీసుదేశాలుకూడా అరబ్ తీర్మానాన్ని అభినందించాయి

హామర్షెల్డు ఆయా దేశాలతోసమాలోచనలుజరిపి ఆర్థికాభివృద్ధి మున్నగు అన్ని అంశాలపై సమితికి సెప్టెంబరు 30 నాటికి నివేదించాలని తీర్మానంలో కోరబడింది.

లెబనాన్‌లో సంతృప్తి

రాత్రి ఐక్యరాజ్య సమితి ఆమోదించిన అరబ్ తీర్మానంవల్ల లెబనాన్‌లోని ప్రభుత్వ వర్గాలూ, విప్లవ వర్గాలూ తమ సంతృప్తిని వెల్లడించాయి. అరబ్ రాజ్యాల ఆంతర సంబంధాలపట్ల తిరిగి యీ తీర్మానం విశ్వాసాన్ని సృష్టిస్తున్నదనీ అరబ్ రాజ్యాలు పరస్పర గౌరవంతో వ్యవహరిస్తే సమస్య పూర్తిగా పరిష్కారం కాగలదనీ ప్రభుత్వ వర్గాలు భావించాయి. ప్రతిపక్ష నాయకుడు మాజీ ప్రధాని సాహెబ్‌సలాం యీ తీర్మానం శుభప్రారంభమన్నాడు. విదేశీ జోక్యమే అరబ్ వైషమ్యాలకు కారణమనీ విదేశీ జోక్యం తొలిగితే అరబ్ రాజ్యాలు సమైక్యంగా శాంతిప్రదంగా స్వాతంత్ర్యంతో వ్యవహరిస్తాయనీ ఆతడు అన్నాడు. (యు-పి-ఐ)

రష్యా మళ్లీపరీక్షలు జరిపితే తమ నిషేధంరద్దవుతుందని ఐసెన్‌హోవర్

వచ్చే అక్టోబర్ 1 నుండి ఏడాది పాటు నిషేధం: ఆ తరువాత ఏటా పొడిగింపు

యుద్ధ ప్రమాద నివారణకు యిదేశరణ్యమని క్రుశ్చేవ్

వాషింగ్‌టన్, ఆగస్టు 22

కొన్ని షరతులకు లోబడి వచ్చే అక్టోబర్ 1 నుండి ఒక సంవత్సర కాలం అమెరికా అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని నిలిపివేస్తుందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ నిషేధాన్ని సంవత్సరం, సంవత్సరంపొడిగించాలని అమెరికా సంకల్పించుతున్నట్లాయన వివరించారు.

అయితే ఆరోజుకు అణ్వస్త్రపాటవ పరీక్షల్ని రద్దుచేస్తూ అంతర్జాతీయ ఒప్పందానికి రాయబారాలుజరగాలనే షరతుకు లోబడి ఈ నిర్ణయం గైకొనబడింది.

సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని తిరిగి ప్రారంభిస్తేపరీక్షల్ని నిలిపివేయాలనే అమెరికా నిర్ణయం దానంతటదే రద్దయిపోతుందని ఐసెన్‌హోవర్ అన్నారు.

క్రుశ్చేవ్ ప్రకటన

లండన్, ఆగస్టు 22: 800 మంది బ్రిటిష్ కళాకారులు, విమర్శకులు వ్రాసిన లేఖకు సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ సమాధానం యిస్తూ అణుయుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి ఏకైక మార్గం అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని ఎట్టి షరతులూ లేకుండా నిషేధించడమేనని అన్నారు.

అణు ప్రయోగాలు మానవుల ఆరోగ్యం, ప్రాణాలకు ప్రమాదకరమని ఈ లేఖలో క్రుశ్చేవ్ అంగీకరించారు.

అహ్మదాబాద్‌లో లాఠీఛార్జి

కోర్టు ఆవరణలో పోలీసుల్ని జనసమూహం కొట్టబోగా

అహ్మదాబాద్, ఆగస్టు 22

సత్యాగ్రహులు కోర్టు విచారిస్తున్న సందర్భంలో ఆసమీపంలోనున్నపోలీసు కానిస్టేబిల్స్‌ను జనసమూహం కొట్టబోగా పోలీసులు నేటి మధ్యాహ్నం లాఠీ ప్రయోగం చేశారు సుమారు 10 మంది గాయపడినట్లు తెలుస్తున్నది ఆ తరువాత ప్రజలు వెళ్ళిపోయారు. గాయపడినవారిలో యిద్దరు మేజిస్ట్రేటుకు ఫిర్యాదు చేయగా ఆయనపూర్తి వివరాలకు పోలీసుల్ని అడిగారు.

జిల్లాలకు వెళ్లే బస్‌ల బంద్

ఒక సబిన్‌స్పెక్టర్ చర్య ఫలితంగా

హైద్రాబాద్, ఆగస్టు 22

బస్ కదులుతుం[illegible] కండక్టర్ [illegible] [illegible] నుండి జిల్లారూట్లలో [illegible] బస్‌లు నిలిచి పోయినవి.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆర్. టి. సి. యూనియన్ నాయకులు మక్దూం మొహియుద్దీన్, ఎం-ఎల్-సి అంజయ్యలతో ఈ సమస్యా పరిష్కారార్థం చర్చలు జరుపుతున్నారు.

మహబూబ్ నగరంలో గవర్నర్ పర్యటన

సెప్టెంబర్ 1 [illegible]

నేడు రాజభవనంలో జరిగి[illegible] దుకు రాష్ట్ర శాసనసభ, శాసన [illegible] డలులోని మహిళా సభ్యురాలు [illegible] దరూ, శ్రీమతి వి. శ్యామలాదేవి, శ్రీమతి జ్ఞానకుమారి హాజరైనారు.

రాష్ట్ర హైకోర్టులోని పెండింగ్ కేసులు 390

వాటి వయస్సు ఐదేళ్లపైబడే ఉన్నట్లు అసెంబ్లీలో రివెన్యూమంత్రి తెలివిడి

హైద్రాబాద్, ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గతఐదేళ్లపైబడిగా390 కేసులు-1958 ఫిబ్రవరి 1 నాటికి-అపరిష్కృతంగా నిలిచిఉన్నాయని నేడు శాసనసభలో ముఖ్యమంత్రికి బదులు జవాబిస్తూ రివెన్యూమంత్రి శ్రీకళావెంకట్రావు చెప్పారు.

ఈ అపరిష్కృతమైన కేసుల్ని సాధ్యమైనంతగా పరిష్కరించి వేయడానికి జడ్జీలు వీలైన కృషి అంశా జరుపుతున్నారనీ పని ఎక్కువైనందున 18 గురు శాశ్వత జడ్జీలు కాక మరో ముగ్గురు అదనపు జడ్జీలు రాష్ట్రహైకోర్టులో పనిచేస్తూన్నారనీ ఆయన శ్రీ ఎల్లమంచారెడ్డి ప్రశ్నకు జవాబుగా వివరించారు.

విదేశీ ద్రవ్యం

సింగరేణి కాలరీల విస్తరణ కవసరమైన యంత్రాల్నికొనేందుకు రాష్ట్రప్రభుత్వం 74 లక్షల విదేశీ ద్రవ్యాన్ని కోరితే కేంద్రం 87 లక్షలు మంజూరు చేసిందనీ బొగ్గుగనుల్లో ఉత్పత్తికై పవిత పద్ధతులు యంత్రాలూ వినియోగింపబడుతున్నాయనీ యీ కొత్తయంత్రాలవల్ల కొద్దిమందికి మాత్రమే తిరిగి పనిచేయడం ఉంటుందనీ శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నకు రివెన్యూమంత్రి జవాబిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రింది పరిశ్రమల్లోని కార్మికులకుకూడా అదనపు 6 రూపాయల భత్యం ఇచ్చేందుకు కేంద్రాన్ని అభ్యర్థించగా పాలసీప్రకారం స్వల్పాదాయ వర్గాలకు లభింపజేసే సౌకర్యాలకై ఇచ్చే గ్రాంటులో ప్రభుత్వ పారిశ్రామికులు చేరరని జవాబు లభించినట్లు మరో ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు.

లైసెన్సులు

1957 జనవరి నుండి 1958 ఫిబ్రవరి వరకు ప్రాస్పెక్టింగ్ లైసెన్సులకై వ్యక్తులనుండి 127, కంపెనీలనుండి 9, మైనింగ్ లీజులకై వ్యక్తులనుండి 28, కంపెనీలనుండి 5 దరఖాస్తులు చేరగా వ్యక్తులకు 28 ప్రాస్పెక్టింగ్ లైసెన్సులు కంపెనీలకు 1,వ్యక్తులకు మైనింగ్ లీజులు 13, కంపెనీలకు 1 మంజూరైనట్లు శ్రీ పి-వెంకట సుబ్బయ్యకు రివెన్యూమంత్రి తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రంలోవలెనే ప్రతి మూడు నెలలకొకసారి రాష్ట్రంలోని గ్రంథాలు, పత్రికల కేటలాగు తయారు చేయనడుతున్నదిగాని దాని ముద్రణ గవర్నమెంటు ముద్రణాలయంలో ఇంకా జరగలేదని హోం మంత్రి శ్రీ రంగారెడ్డి శ్రీ గోపాలకృష్ణయ్యకు చెప్పారు.

బి. డి. ఓ. ల పని

శ్రీ రాజారాం ప్రశ్నకు ప్లానింగ్ మంత్రి శ్రీ వి- బి- రాజు బ్లాక్ డెవలప్ మెంటాఫీసర్ ఎలా పనిచేసేదీ వివరించారు బి. డి- ఓ కలెక్టరుకు అధీనుడై పనిచేస్తాడు. ప్రతి బి- డి- ఓ కు ఒక జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటుగా ఉంటాడు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఇతర ఉద్యోగులు బి- డి- ఓ క్రింద పనిచేస్తూ సాంకేతిక వ్యవహారాల్లో మాత్రం తమతమ శాఖల అధిపతులకు అధీనులై పనిచేస్తారు. బ్లాక్ లెవెల్ ఆఫీసర్ల జట్టుకు బి- డి- ఓ- నాయకుడన్నమాట.

శ్రీ పి గున్నయ్య ప్రశ్నకు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఎస్-బి-పి-పట్టాభిరామారావు జవాబిస్తూ సాంఘిక సంక్షేమ శాఖలో ఎస్- జి. ఓ- లుగా 9 మంది హరిజన, 10 మంది హరిజన - క్రిస్టియన్ మహిళలు పని చేస్తున్నారన్నారు.

పాఠ్య గ్రంథాల కమిటీ

శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు ఆయన జవాబిస్తూ వివిధ తరగతులకై పాఠ్యగ్రంథాలు నిర్ణయించేందుకు ప్రభుత్వం ఒక సెలెక్టు కమిటీని నిర్ణయించిందనీ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆకమిటీ సభ్యులపేర్లు వెల్లడించే వీలు లేదనీ అన్నారు. ఈపాఠ్యగ్రంథాలకైసైఫాబాద్‌లోని పబ్లికేషన్స్ బ్యూరో భవనంలో ఒక ప్రత్యేక ముద్రణ విభాగం ఏర్పాటుందనీ ఇంకా చాలా సామగ్రి చేకూరలేదనీ కూడా ఆయన తెలిపారు.

భారత గ్రామాలపై మళ్ళీ పాక్ కాల్పులు

గురువారంనుండి కుషీరాబ్లాక్ ప్రాంతంలో తీవ్రతరం చేయబడినవైనం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

అస్సాంలోని సుర్మా ప్రాంతంలోని కుషీరా బ్లాక్ గ్రామాలలో పాకిస్తానీ దళాలు నిన్నటి నుండి తీవ్రమయిన కాల్పుల్ని జరుపుతున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది' అసలు ఆగస్టు 19 ఉదయంనుండే కాల్పులు జరుగుతున్నవి.

సుతర్కండి గ్రామంలోనూ ఆ సమీప గ్రామాలలోనూ కాల్పులు ఎక్కువగా జరుగుతున్నవి. భారత పోలీసు దళాలు తిరిగి కాల్పులు జరుపుతున్నవి.

కుషీరాబ్లాక్ గ్రామాలు భారత దేశంలోనివి. వీటిపై వివాదంలేదు. అయినా అట్టి ప్రాంతాలలో వివారం లేవడానికి పాకిస్తాన్ దురాక్రమణ కుట్రను యిటీవలగా అవలంబిస్తున్నది.

కామన్వెల్తు సెక్రటరీలు, ప్రధాన మంత్రులు సమావేశం అవబోతుండగా ఈ కాల్పులు విచారకరమైనవని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరన్నారు.

అమెరికాచే అణు ప్రయోగాల విరమణ

మంచివార్త అని లోకసభలో ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 22

అమెరికా అణు ప్రయోగాల్ని శాశ్వతంగా విరమిస్తూ త్వరలోనే ప్రకటన చేయగలదని వాషింగ్టన్ నుండి వచ్చినవార్త "మంచి వార్త" అని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో అన్నారు.

అయితే యింతవరకూ వార్తాపత్రికల ద్వారానే ఆ వార్త వచ్చిందనీ అధికారక సమాచారమేదీ అందలేదనీ ఆయనన్నారు.

పజన్సీ ప్రాంతంలో రోడ్లు

శ్రీకాకుళం జిల్లా పజన్సీ ప్రాంతంలో రవాణా సౌకర్యాల నిమిత్తం రోడ్ల నిర్మాణానికై ప్రభుత్వం70వేల రూపాయలు కేటాయించిదనీకురువం నుండి ములగేడువరకు 14 మైళ్ళ 8 ఫర్లాంగుల రోడ్డు వేయాలనుకుంటున్నామనీ శ్రీ గున్నయ్య ప్రశ్నకు రవాణామంత్రి శ్రీ మందుముల నరసింగరావు జవాబిచ్చారు.

ప్రతిశాఖ చేసేత వస్త్రాలను కొనాలని ఆదేశింపబడిందనీ అయితే ఎంత వస్త్రం కొనబడేది లెక్క తేలలేదనీ అవసరమైనప్పుడు ఆయా శాఖలు కొంటున్నాయనీ పరిశ్రమలమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

(నాలుగవపేజీచూడుడు)



ఇతర ఆదాయాలపై కూడ పరిమితి నిర్ణయం

రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరగలదట

హైద్రాబాద్, ఆగస్టు 22

వ్యవసాయ ఆదాయముగాక మిగిలిన ఆదాయాలపై పరిమితిని నిర్ణయించడంలో ఎదురయ్యే అవరోధాల్ని తొలగించడానికి గాను రాజ్యాంగాన్ని సవరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నిన్న రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

ఒక్క వ్యవసాయ ఆదాయంపైననే పరిమితిని ఎందుకు నిర్ణయించాలని సభలోని అన్నివర్గాలవారూ చేసిన విమర్శ దృష్ట్యా రెవిన్యూ మంత్రి ఈ ప్రకటన చేశారు. (ఎ. ఎస్. ఎస్.)

జి. టి. ఎక్స్‌ప్రెస్ గమనంపై రైల్వేల మంత్రి అసంతృప్తి

జూన్‌లో ఒక్కసారి అది రైటు టైముకు నడిచిందట

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ఈ యేడాది జూన్ నెలలో ఢిల్లీ-మద్రాసు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఎన్నిసార్లు సరైన సమయంలో గమ్యస్థానం చేరింది? అని నేడు రాజ్యసభలో శ్రీ కేశవరావు ప్రశ్నించగా సభ ఆందోళనగలదిగనవ్వింది.

ఈ ప్రశ్నకు రైల్వేల డిప్యూటీ మంత్రి పానవాత్ ఖాన్ జవాబిస్తూ "జూన్‌లో ఒక్కసారి మాత్రమే రైటు టైముకు ఎక్స్‌ప్రెస్ మద్రాస్ చేరింది" అన్నారు. అలా రైటు టైముకు వచ్చిన ఒక్కసారైనా ఆ రైళ్లలో ఎవరు ప్రయాణం చేస్తున్నందువల్ల వచ్చింది. అని వలువురు మళ్లీ ప్రశ్నించారు. మధ్యలో ఎవ్వరో, [illegible] రైల్వేల మంత్రి ప్రయాణం [illegible] చారు, అని ఛలోక్తి వివరగా [illegible] అడుగుతున్నారు.

[illegible] తృప్తిగానే [illegible] పరిస్థితి కాగుపడాలని [illegible] ర్యాలు గైకొనవలదుతున్నా [illegible] ఇకముందైనా వాకచ్చితంగా రైటు టైముకు జి. టి. వస్తుందని చెప్పజాలక పోయినా, కొంత మెరుగు కావచ్చు [illegible] వన్నారు. (యు-పి-ఐ)

పైరాలో "కమ్యూనిస్టు పాఠశాల"

ఆంధ్ర నికేతనోన్నత పాఠశాల వ్యవహారాలు

ఖమ్మం, ఆగస్టు 22

మధిర తాలూకా 'వైరా'లోగల 'ఆంధ్ర నికేతనోన్నత పాఠశాల' నిర్వాహక సంఘం, కేవలం కమ్యూనిస్టు పార్టీ అభిమానంతో, విద్యార్థుల ప్రవేశంపట్ల తీవ్రమైన విచక్షణను పాటిస్తూ, కమ్యూనిస్టు అభిమానులు కానివారికి సంబంధించిన విద్యార్థులను పాఠశాల తరగతులనుండి బయటికి నడిపిస్తున్నారనీ, యిందువల్ల విద్యార్థులు నానా యిబ్బందులపాలు కావలసి వస్తోందనీ కొందరు విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున, విద్యాశాఖాధికారులకూ, విద్యామంత్రికీకూడా విజ్ఞప్తులు చేయబడ్డాయి.

'ఆంధ్ర నికేతనోన్నత పాఠశాలా నిర్వాహక సంఘం' ప్రభుత్వంనుండి ప్రతిసంవత్సరం సహాయం పొందుతూ తమ కమ్యూనిస్టు రాజకీయాలకి అనుగుణంగా పాఠశాల పరిస్థితులను నడిపిస్తూన్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినవస్తున్నవి. నిరాశాలిన్వలేదనే సాకుతో పాత విద్యార్థులకు కూడా బోధన నిరాకరించబడుతున్నదట. ఇటీవల జరిగిన పాఠశాల విద్యార్థి సంఘం యెన్నికలను, తమకు అనుకూలంగా లేని విద్యార్థులు ఎన్నికైనందున, కమిటీచే నియమింపబడిన ప్రధానోపాధ్యాయుడు గుర్తించకుండా, మరో విద్యార్థి సంఘాన్ని స్వయంగా నామినేటు చేశారని తెలుస్తున్నది. తమ పార్టీ రాజకీయాలకు ఉపయోగించరని విశ్వాసం కలిగిన ఉపాధ్యాయులను సైతం బయటికి నడిపించి, వారి స్థానే క్రొత్తవారిని స్వేచ్ఛగా నియమించుకోవడం, ప్రభుత్వ విద్యాశాఖాధికారుల సలహాలను సైతం పెడచెవిన పెట్టడం యీసంఘం నిత్యకృత్యాలలో ఒక భాగమనికూడా విజ్ఞప్తులు జరుగుతున్నాయి. [ఒ-వి]

విళంబి సం॥ నిజ శ్రావణ శుక్ల నవమి
మ॥ 11-2 జ్యేష్ఠ శు. 9-3
ఉ॥ 5-6 మొ:
(శాలివాహన శకము: 1-8-1880)
1958 ఆగస్టు 23 శనివారము.

సరైన పద్ధతి

"సత్పురుషుల స్థితి ఈశ్వరుని స్థితి వంటిదైనచో వారికి గూడ ప్రమాదమే. ఒక సత్పురుషునియొక్కగాని, బుద్ధునియొక్కగాని నామ స్మరణముచే పూర్వ పాపములు నశించునని తలచుట మూఢ విశ్వాసము. ఈశ్వర నామము చేత పూర్వ పాపములు నశించునని చెప్పుటయే సరియైన పద్ధతి."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 28
శనివారము

మన ఆహార పరిస్థితి

మన దేశ ఆహార పరిస్థితిని గూర్చి లోక సభలో జరిగిన చర్చ [illegible] చదగియున్నది.

[illegible] చాలమట్టుకు అమలులో ఆహార సమస్య అతిప్రధాన సమస్యగా నున్నది. కొన్ని సంవత్సరాల నుండి అధిక ఆహారోత్పత్తి కృషి జరుగుచున్నప్పటికిని, యీ విషయమై చాల ప్రచారము జరుగుచున్నప్పటికిని, ప్రస్తుతము మన పరిస్థితి సంతృప్తికరముగా లేకపోవుట విచారించదగిన విషయము. సాధ్యమైనంత తొందరగా ఆహార విషయములో స్వయం సమృద్ధతను సాధించకపోయినచో కడకు అన్ని రంగాలలోను మనము ఉద్దేశించిన ప్రగతి దెబ్బ తినగలదని నిస్సంశయముగా చెప్పవచ్చును. మన అభివృద్ధి ప్రణాళికలకు అన్నింటికిని జీవనాధారమైనది అధిక ఆహారోత్పత్తి ప్రణాళిక.

విదేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనకపోయినచో, మనకు గడచుట లేదు. ఈ పరిస్థితి చాల శోచనీయమైనది. వ్యవసాయ దేశమని చెప్పబడు మన దేశము పరదేశాలమీద తిండి వస్తువుల కొరకు ఆధారపడుట నిజానికి అవమానకరమైనదని చెప్పవచ్చును. మన పరిశ్రమలు మొదలైనవానికి కావలసిన యంత్ర సామగ్రి కొరకు వినియోగించవలసిన విదేశ నాణెములు చాలమట్టుకు ఆహార ధాన్యాల దిగుమతుల కొరకు వినియోగపడు పరిస్థితిని సాధ్యమైనంత తొందరగా నివారించవలసియున్నది.

లోక సభలో జరిగిన చర్చల సందర్భమున సభ్యులు వివిధమైన సూచనలు గావించియున్నారు. రైతులకు గిట్టుబాటైన ధరలు లభించవలసిన అవశ్యకత కలదని కొందరు చెప్పియున్నారు. ఇందులో సమస్య అతిప్రధాన సమస్యగా నున్నది. కొన్ని సంవత్సరాల నుండి అధిక ఆహారోత్పత్తి కృషి జరుగుచున్నప్పటికిని, యీ విషయమై చాల ప్రచారము జరుగుచున్నప్పటికిని, ప్రస్తుతము మన పరిస్థితి సంతృప్తికరముగా లేకపోవుట విచారించదగిన విషయము. సాధ్యమైనంత తొందరగా ఆహార విషయములో స్వయం సమృద్ధతను సాధించకపోయినచో కడకు అన్ని రంగాలలోను మనము ఉద్దేశించిన ప్రగతి దెబ్బ తినగలదని నిస్సంశయముగా చెప్పవచ్చును. మన అభివృద్ధి ప్రణాళికలకు అన్నింటికిని జీవనాధారమైనది అధిక ఆహారోత్పత్తి ప్రణాళిక.

విదేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనకపోయినచో, మనకు గడచుట లేదు. ఈ పరిస్థితి చాల శోచనీయమైనది. వ్యవసాయ దేశమని చెప్పబడు మన దేశము పరదేశాలమీద తిండి వస్తువుల కొరకు ఆధారపడుట నిజానికి అవమానకరమైనదని చెప్పవచ్చును. మన పరిశ్రమలు మొదలైనవానికి కావలసిన యంత్ర సామగ్రి కొరకు వినియోగించవలసిన విదేశ నాణెములు చాలమట్టుకు ఆహార ధాన్యాల దిగుమతుల కొరకు వినియోగపడు పరిస్థితిని సాధ్యమైనంత తొందరగా నివారించవలసియున్నది.

లోక సభలో జరిగిన చర్చల సందర్భమున సభ్యులు వివిధమైన సూచనలు గావించియున్నారు. రైతులకు గిట్టుబాటైన ధరలు లభించవలసిన అవశ్యకత కలదని కొందరు చెప్పియున్నారు. ఇందులో సత్యము కలదు. వ్యవసాయము లాభసాటియైన వృత్తి కావలసియుండును. ఇది జరిగినప్పుడే రైతులకు అధిక ఆహారోత్పత్తి విషయమై యెక్కువ శ్రద్ధ కలుగగలదు. మన దేశములో ఎకరానికి పండు పంటను ఇతర దేశాల పంటతో పోల్చినప్పుడు చాల తక్కువగానున్నదని వెల్లడియగుచున్నది అందుచేత యీ పంటను యెక్కువ చేయుటకొరకు కృషి చేయవలసియున్నది. ఈ కృషి ఇతోధికముగా జరుగుట కొరకు గిట్టుబాటైన ధరలు రైతుకు లభించుటగూడ ఒక ముఖ్యమైన ఆవశ్యకత. ఇంతకు పూర్వము మేము బహు పర్యాయములు ఉద్ఘాటించినట్లు రైతులకు స్వల్పకాలపు పెట్టుబడులు, తగిన విత్తనాల సరఫరా, సరియైన నీటి వసతి, పంటల రోగాల నివారణ, సకాలములో పశువుల వ్యాధుల నివారణ మొదలైన సౌకర్యాలు కల్పించుటకు ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసియుండును.

లోక సభలో మాట్లాడుచు ఆహార ధాన్యాల ధరలు ఒక నిర్ణీత స్థాయిని పొందుటకొరకు ప్రభుత్వము తగిన చర్యలను తీసికొనుటలో విఫలమైనదనియు, తాను అధ్యక్షతన నియమింపబడిన సంఘము చేసిన సిఫారసులు అమలు చేయలేదనియు శ్రీ అశోక మెహతా విమర్శించియున్నారు. ఇందుకు సమాధానము చెప్పుచు ఆహార శాఖామంత్రి శ్రీ జెయిన్ అశోక మెహతా కమిటి సూచనలను చాలమట్టుకు అమలు [illegible]నని తెలిపినారు. ఆహార [illegible] జాతీయ సమస్య. ఇది అన్ని పక్షాలకు, అన్ని వర్గాలకు, అందరు వ్యక్తులకు సంబంధించినది. అందుచేత అధిక ఆహారోత్పత్తికై జరుగు కృషికి అందరియొక్క సంపూర్ణ సహకారము మిక్కిలి అవసరము. ఆహార స్వయం సమృద్ధతను సాధించుటలో యెటువంటి ఆలస్యము జరుగుటకు వీలు లేదు. సాధ్యమైనంత త్వరగా మన దేశము తనకు కావలసిన తిండి వస్తువులను తానే పండించుకొనగలిగిన స్థాయిని పొందవలసియున్నది.

[illegible] తవంతృప్తిగానే [illegible] పరిస్థితి కాగుపడాలని [illegible] ర్యాలు గైకొనవలదుతున్నా [illegible] ఇకముందైనా వాకచ్చితంగా రైటు టైముకు జి. టి. వస్తుందని చెప్పజాలక పోయినా, కొంత మెరుగు కావచ్చు [illegible] వన్నారు. (యు-పి-ఐ)

హైద్రాబాదులో అక్టోబరు నుండి కేంద్ర విద్యాసంస్థ

ఇంగ్లీషు విద్యాబోధనకు ఏర్పాటవుతున్నదని శ్రీమాలి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

హైదరాబాదులో కేంద్ర విద్యా సంస్థను నెలకొల్పాలని భారత ప్రభుత్వము నిశ్చయించినట్లు విద్యా మంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీ మాలి రాజ్యసభలో శ్రీ వి. ప్రసాదరావు ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

పబ్లిక్ సొసైటీ చట్టంక్రింద ఈ సంస్థ నమోదు చేయబడిందనీ, ఈ సంస్థ గార్యక్రమాలను ఒక గవర్నర్ల మండలి పర్యవేక్షిస్తుందనీ, 1958 అక్టోబరులో సంస్థ పని చేయడం ప్రారంభిస్తుందనీ ఆయన వివరించారు.

అంతర్జాతీయ భూభౌతికసంవత్సర కార్యక్రమంలో ఇండియా వహిస్తున్న పాత్రని గూర్చి శ్రీ ఎన్. ఎమ్. లింగం అడిగిన ఒక ప్రశ్నకు వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతికవ్యవహారాలమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ జవాబిస్తూ, ఇండియా అంతర్జాతీయ భూభౌతిక సంవత్సరం కాలానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటోందనీ, దేశం అంతటా 63 ప్రదేశాలలో పరిశీలనలు జరుగుతున్నాయనీ, అంతర్జాతీయ భూభౌతిక సంవత్సరాంతంవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయనీ తెలియజేశారు.

హరిజన సంక్షేమ కార్యక్రమం

హరిజన సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ఆర్థిక శాఖలు ఆమోదించిన అనంతరం కేంద్రం ఆమోదంకోసం నిరీక్షించకుండానే ఆర్థిక సంవత్సరారంభం నుంచి అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వాలకు అధికారం యివ్వడము అయిందని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా రాజ్యసభలో ఈవాళ శ్రీ కోరిరామ్ ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

1956-59 మధ్య కాలంలో హరిజనులగృహనిర్మాణంనిమిత్తం ఇండియా ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన సొమ్ములో యించుమించు 21 లక్షల వినియోగం కాకుండా ఉండిపోయిందనీ ఆంధ్రప్రదేశ్, బీహారు, జమ్ము, కాశ్మీరు, మైసూరు రాష్ట్రాలలో ఎంత డబ్బు వినియోగం కాకుండా ఉన్నదీ యింకా లెక్కలు అందలేదనీ ఆమె అన్నారు.

యోగాసనాలలో శిక్షణ

ప్రభుత్వం సహాయం పొందుతున్న సంస్థలలో యోగాసనాలలో ఎంత మంది శిక్షణపొందారుఅని శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ ప్రశ్నించగా, ప్రభుత్వం విశాలాలిచ్చిన 8 సంస్థలలో 1956-57, 1957-58 సంవత్సరాలలో 73,056 మంది శిక్షణ పొందినట్లు తెలియవచ్చిందనీ, ఈ యోగాసనాలలో ప్రాథమిక తరగతి పూర్తిచేయడానికి 40 రోజులు ఉన్నత తరగతి పూర్తి చేయడానికి 2 ఏళ్ళు పడుతుందనీ విద్యామంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీ మాలి రాజ్యసభలో చెల్లడించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యాయామవిద్యాభివృద్ధి నిమిత్తం కేటాయించిన సొమ్ములోంచి, యోగాసనాలలో శిక్షణ యిచ్చే సంస్థలకు అవసరాన్నిబట్టి తగు మొత్తాలు మంజూరుచేయబడతాయని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యాభివృద్ధి

కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీ మాలి రాజ్యసభలో డాక్టరు ఆర్. బి. గౌర్ ప్రశ్నకు జవాబిస్తూ విద్యావంతులైన నిరుద్యోగులకు సహాయపడడానికి, ప్రాథమిక విద్యను అభివృద్ధి పరచడానికి రూపొందించిన పథకంలోని ముఖ్యాంశాలను ఇలా వివరించారు.

1. 1958-59లో 15,000 మందినీ, 1959-60 లో 20,000 మందినీ, 1960-61లో 25,000మందినీ మొత్తం 60,000 మంది ఉపాధ్యాయులను నియమించడం అవుతుంది. ఈ ఉపాధ్యాయుల కృషిని పర్యవేక్షించడానికి 1200 మంది ఇన్‌స్పెక్టర్లను నియమిస్తారు. 600 మంది ఉపాధ్యాయినులకు వసతులు నిర్మించడం అవుతుంది.

2. పాఠశాలలు లేని గ్రామాలలో కొత్తగా పాఠశాలలను ఏర్పాటుచేయడానికి ఈ ఉపాధ్యాయులను ప్రధానముగా వినియోగించడం అవుతుంది.

3. 6-14 ఏళ్ళ మధ్యవయసుగల బాలబాలికలలో ఎంతమంది పాఠశాలలకు వెళ్ళడంలేదో లెక్కచూచి ఆ నిష్పత్తి ప్రకారం వివిధరాష్ట్రాలకు ఈఉపాధ్యాయులను పంపకం చేయడం అవుతుంది.

4. ఈపథకంక్రింద సాధ్యమైనంత మంది ఉపాధ్యాయినుల నేకరించడం అవుతుంది.

5. ద్వితీయప్రణాళికక్రింద రాష్ట్రాలు కొనసాగించే కార్యక్రమాలకుతోడుగా ఈవిస్తరణకార్యక్రమం కొనసాగించబడుతుంది.

6. ఈక్రింది ప్రయోజనాలనిమిత్తం ఇండియాప్రభుత్వము నూటికినూరుపాళ్ళు ఆర్థికసహాయముచేస్తుంది పునరావృత్తం అయ్యే వ్యయం (నియమితమైన సంవత్సరం నుండి 3 ఏళ్లపాటు.) అ. ఉపాధ్యాయుల వేతనాలు (జీతభత్యాలు) ఆ. ఇన్స్పెక్టర్ల వేతనాలు పునరావృత్తం కానివ్యయం. ఇ. ప్రతిఉపాధ్యాయునికి పరికరాలక్రింద 250 రూపాయల గ్రాంటు, ఈ. ట్రెయినింగు పొందని ఉపాధ్యాయులకు స్వల్పకాల శిక్షణ యిచ్చేనిమిత్తం అయ్యే వ్యయం. ఇది నెలకు మనిషికరికి 10 రూపాయలు చొప్పున యివ్వబడుతుంది. ఇ. గ్రామీణ ప్రాంతాలలో నియమించబడే ఉపాధ్యాయినుల వసతినిమిత్తం ఒక్కొక్కయింటికి సుమారు 2500 రూపాయలు.

7. 8 ఏళ్ళు అయిన తర్వాత రాష్ట్రప్రభుత్వాలే ఖర్చును భరించవలసి ఉంటుంది.

జెస్సప్ అండ్ కంపెనీ

కలకత్తాలోని జెస్సప్ అండ్ కంపెనీని జాతీయంచెయ్యడం అవసరమని ప్రభుత్వం భావించడం లేదని పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా లోక సభలో శ్రీమతి పార్వతీ కృష్ణన్ ప్రశ్నకు జవాబిస్తూ చెల్లడించారు.

కంపెనీఉద్యోగులు కంపెనీని జాతీయం చేయవలసిందిగా కోరుతూ, ప్రభుత్వానికి ఒక మహజరు పంపారనీ, 1957వ సంవత్సరపు పరిశ్రమల చట్టంలోని 18 [ఏ] సెక్షను క్రింద ప్రభుత్వం అదివరకే కంపెనీ నిర్వహణాధికారాన్ని స్వీకరించిందనీ ఆయన వివరించారు.

దక్షిణాదిన ముద్రణాలయాలు

దక్షిణాదిన రెండు ముద్రణాలయాలను నెలకొల్పడానికి భూమి సేకరించబడిందనీ యంత్రాల దిగుమతికి విదేశీద్రవ్యం లభించనందున ఈముద్రణాలయాలను నెలకొల్పే పని నిలిచిపోయిందనీ, వర్క్సు, గృహనిర్మాణ, సరఫరాశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చాందా లోకసభలో శ్రీ రామలింగంవాడార్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

ప్రధానికి కొత్తగృహం

భారతప్రధానికి కొత్త గృహాన్ని నిర్మించే ప్రతిపాదన ప్రస్తుతానికి నిలిపివేయడమయినదని కేంద్ర వర్క్సు, గృహాలు, సప్లయిల ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చాందా శ్రీ యుతులు డి. సి. శర్మ, భక్తదర్శన్, నావల్ ప్రభాకర్ అడిగినప్రశ్నకు చెప్పిన సమాధానంలో చెల్లడించారు.

కార్మికసమ్మె విరమణ

రు 6 నగరభత్యం, వర్కర్ల వర్గీకరణ, సర్వీసు వెయిటేజి అంశాలు ఆగస్టు 1 నుండి అమలు

హైద్రాబాద్, ఆగస్టు 22

వచ్చే బుధవారంనుండి జరుగవలసి ఉన్న 80 వేల మంది కార్మికుల జనరల్ సమ్మెనేడు ఉపసంహరింప బడింది. ఈ ఉదయం మంత్రివర్గ ఉపసంఘంతో ట్రేడ్ యూనియన్ నాయకుల చర్చలు ఫలించడంతో సమ్మె విరమణ ప్రకటింపబడింది.

మజ్దూర్ సంఘం, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులతోకూడిన సమ్మెకమిటీవారు ఆయా ప్రాతినిధ్య సంఘాలవారు జారీచేసిన సమ్మెనోటీసుల్ని ఉపసంహరించుకోవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన కన్సెషన్లు హామీలదృష్ట్యా యీనిర్ణయాన్ని గైకొన్నట్లు సమ్మెకమిటీ ప్రకటించింది.

నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ పి. నరసింగరావు (సోష) ప్రవేశపెట్టిన విరామ తీర్మానాన్ని యీనిర్ణయం దృష్ట్యా స్పీకర్ తోసిపుచ్చారు. ఆవిరామ తీర్మానం సమ్మెపరిస్థితిపై సత్వర చర్చను కోరుతూ ప్రతిపాదించబడింది.

కార్మిక నాయకులతో మంతనాల అనంతరం ప్రభుత్వం ప్రస్తుతం అంగీకరించిన, ముమ్ముందు అంగీకరించనున్నఅంశాలు 1958 ఆగస్టు 1 వ తేదీనుండి అమల్లోకి రాగలవని ప్రకటించబడింది.

ఉభయ నగరాల్లోను గల కార్మికులకు (రు 200 లోపు ఆర్జించుకొనేవారికి) రు 6 నగరభత్యాన్ని ప్రభుత్వం ఇవ్వనిశ్చయించింది. రు. 200 ఆర్జించేవారికి కూడా యీఆరురూపాయలు లభిస్తాయి.

ఇక వర్కర్ల వర్గీకరణ విషయంలో హనుమంతరావు కమిటీ నివేదికను ప్రభుత్వం అంగీకరించింది హన్మంతరావు కమిటీ నివేదికలో సూచించిన వర్గీకరణ విషయమై ఇతర ప్రభుత్వ శాఖలతో సంప్రదించి నివేదించడానికి కార్మికశాఖనుండి ఒక ప్రత్యేకాధికారి నియమింపబడుతారు. రెండునెలల్లో యీ నివేదిక ప్రభుత్వానికి చేరాలి. దాన్ని అమలుపరచడం 1958 ఆగస్టు 1 నుండి జరుగుతుంది.

జెనరల్ కనీస వేతన స్కేలు నిర్ణయించడంలో వర్కర్లుసర్వీసు సంవత్సరాలమొత్తంపై వెయిటేజి యివ్వడం సమంజసమేనని ప్రభుత్వం అంగీకరించి ఎన్నేళ్ళ సర్వీసుకు ఎంత వెయిటేజి ఇవ్వాలన్న విషయం తరువాత తెల్పి ఆగస్టు 1 నుండి అమలుజరుపుతుందని కూడా నేడు ప్రకటించబడింది.

ప్రభుత్వ నిర్ణయాలు 1958 నవంబరు 1 నుండి అమలుజరుగాలన్న డిమాండును ఆర్థిక స్థితి దృష్ట్యా ప్రభుత్వం తోసిపుచ్చింది

ఈకన్సెషన్ల దృష్ట్యా కార్మిక రంగంలో ప్రశాంతస్థితి ఏర్పడి పంచవర్ష ప్రణాళికా విజయానికై అధికోత్పత్తి సాధించ బడగలదని ప్రభుత్వం నేడొక ప్రకటనలో ఆశించింది.

(యు పి.ఐ.)

రాష్ట్రాలకు కేంద్ర సహాయం

వివిధ రాష్ట్రాల ప్రణాళికా పథకాలకు కేంద్ర సహాయాన్ని విడుదల చేయడంలో అనుసరించ దలచిన నూతన విధానాన్ని వివరిస్తూ ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి కారకేశ్వరి సింహా లోకసభలో ఒక ప్రకటన దాఖలుచేశారు.

కేంద్రసహాయాన్ని విడుదల చేయడంలో ఈ క్రింది విధానాన్ని అవలంబించడం అవుతుందని ఆమె తెలియజరిచారు.

1. చేయదలచిన సహాయంలో అధికభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అడ్వాన్సులుగా యివ్వడం అవుతుంది. మొత్తం సొమ్ములో ముప్పాతికవంతు ఈ విధంగా విడుదల చేయబడుతుంది. 1959 మేలో మొదలుపెట్టి 9 నెలసరి సమాన వాయిదాలలో ఈమొత్తాన్ని చెల్లించడం అవుతుంది- ప్రతి నెల సుమారు 15వ తేదీన చెల్లింపులు జరుగుతాయి.

2. 1959 ఫిబ్రవరి ఉత్తరార్థంలో కేంద్ర మంత్రిత్వ శాఖలో ఋణాలు గ్రాంట్లను అంతిమంగా మంజూరు చేసినట్లు ఉత్తర్వుజారీచేయగానే అక్కౌంటంట్ జనరలుసొమ్ము మంజూరు చేస్తారు. శేషం సగదు రూపంలో రాష్ట్రాలకు జమకట్టబడుతుంది.

3. అడ్వాన్సుగా ఇచ్చే మొత్తంపై వడ్డీ వసూలుచేయరు కాని వీటిని ఋణాలుగామార్చివతరువాతవాటిపై వడ్డీ వసూలు చేయబడుతుంది.

ఢిల్లీ జంతు ప్రదర్శనాలయం

ఢిల్లీలోని జంతు ప్రదర్శనాలయంలో 1958 ఆగస్టు 10వ తేదీ నాటికి 143 స్థన్య జంతువులు, 271 పక్షులు వున్నాయి. ఈ ప్రదర్శనాలయం 1959 ఏప్రిల్ 1వ తేదీన ప్రజలకు తెరవబడుతుంది. త్వరలో ఒక ఖడ్గమృగం వీటినిచేరగలదు. ఈ ప్రదర్శనాలయానికి యిప్పటివరకూ 18,59,451 రూపాయలుఖర్చయి నాయని రాజ్యసభలో తెలుపబడింది.

అధికాహారోత్పత్తి పథకం క్రింద మంజూరుచేసిన గ్రాంటులు

అధికాహారోత్పత్తి పథకం క్రింద 1957-58వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వివిధరాష్ట్రాలకు మంజూరు చేసిన గ్రాంటులను ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ శ్రీమతి పార్వతీదేవి నిగమ్ అడిగిన ప్రశ్నపై వెల్లడించారు రాష్ట్రాలకిచ్చిన గ్రాంటులు యీదిగువ యివ్వబడ్డాయి:

[లక్షలలో] ఆంధ్రప్రదేశ్ 25.03, అస్సాం 7.49, బీహారు 72.15, బొంబాయి, 28.41, కేరళ 13.82, మధ్య ప్రదేశ్ 31.31, మద్రాసు 31.92 మైసూరు 20.29, ఒరిస్సా 10.88, పంజాబ్ 29.80, రాజస్థాన్ 6.59, ఉత్తరప్రదేశ్ 80.89, పశ్చిమబెంగాల్ 18.02, జమ్మూ-కాశ్మీర్ 15.16 హిమాచల్ ప్రదేశ్ 18.68, మణిపూర్ 0.08, త్రిపురా 1.67.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ధనసహాయం

ద్వితీయ పరిశ్రమాశాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నిర్ణయించబడిన వ్యయపరిమితి దృష్ట్యాను, ఆర్థిక వనరుల పరిమితి దృష్ట్యాను వర్తమాన సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు 7కోట్లు కేటాయించ బడిందని నీటివనరుల విద్యుత్తుశాఖమంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం రాజ్యసభలో శ్రీ వి. ప్రసాదరావు ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

ఈ సంవత్సరం అదనపు మొత్తాన్ని కేటాయించవలసిందిగా నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు ఇండియా ప్రభుత్వానికి ఇటీవల విజ్ఞప్తిచేసిందా? అని ప్రశ్నించగా అవునని మంత్రి జవాబిచ్చారు. సరిగా ఎంతమొత్తం అదనంగా కావలసిందీ వారు నిర్దేశించలేదనీ, అయితే 10 కోట్ల రూపాయల ఖర్చుతోకూడిన కార్యక్రమాన్ని ఒకదానిని వారు తయారు చేశారనీ మంత్రి వివరించారు. ప్రస్తుతం కేటాయింపును పెంచే అవకాశం లేదనీ నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డుకు ఈవిషయాన్ని వివరించడం అవుతుందనీ మంత్రి తెలియచేశారు.

హిందీలో తంతివార్తలు పంపే సౌకర్యాలు

భారతీయ రైల్వేలలో 47 స్టేషన్లలో హిందీలో తంతివార్తలు పంపించడానికి సౌకర్యాలుఉన్నాయనీ, కేంద్ర రైల్వేలో 8 స్టేషన్‌లలోను ఉత్తర రైల్వేలో 39 స్టేషన్‌లలోను ఇట్టి సౌకర్యాలు ఉన్నాయనీ, రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ పానవాత్ ఖాన్ లోక సభలో శ్రీ కె. బి. మాలవ్యా ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

హైదరాబాద్, ఆగస్టు 22

దక్షిణభారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారిట్లు తెలియజేయుచున్నారు:

పూర్వనిర్ణయం ప్రకారం దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి హిందీ పరీక్షలు ఈనెల 23, 24 మరియు 25 తేదీలలోనే జరుగును. దయచేసి పరీక్షార్థులు, అధ్యాపకులు ఈ విషయమును గమనింప ప్రార్థన.

త్యాగానికి ఇష్టపడకుంటే దేశాభివృద్ధి యోచనకాదు

యువజన కాంగ్రెసు ఉత్సవంలో హోంమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఉద్ఘాటన

విజయవాడ, ఆగస్టు 22

"దేశసేవ చేసినవారిని పూజించటం, గౌరవించటం గొప్ప దేశసేవయే. ఇంతటితోనే మన పని తీరిపోయిందనుకోరాదు. భారతదేశం ఎల్లప్పుడూ స్వతంత్రంగా ఉండాలి. గౌరవప్రదంగా ఉండాలనే కోరిక ఉంటే, మనం సర్వదా దేశాభివృద్ధికి, పేదలకొరకు పనిచేయాలి. నిష్కామసేవ చేయాలి అందుకే ప్రతిజ్ఞ పూనాలి. భారతదేశం స్వతంత్రం నిలిపేకొరకూ, భారతదేశం అన్నిదేశాలకు ఆదర్శంగా ఉండేందుకూ పూనుకోటానికి కూడా ప్రతిన పూనాలి" అని ఆంధ్రప్రదేశ్ హోమ్‌శాఖామంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి యీనెల 19 వ తేదీన ఇక్కడ జరిగిన కళాకారుల సన్మానోత్సవానికి అధ్యక్షతవహిస్తూ తమ సందేశాన్ని అందజేశారు.

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా లాలీచౌక్‌లో సుప్రసిద్ధనటులు శ్రీ పి. సూరిబాబుకూ, యువకవి శ్రీ పిళ్లా వెంకట రత్నకవికి సన్మానం జరిపారు. ఈ ఉత్సవాలను లోకసభ సభ్యురాలు డాక్టర్ కె. అచ్చమాంబ ప్రారంభించారు.

డాక్టర్ అచ్చమాంబ సన్మానోత్సవాన్ని ప్రారంభిస్తూ "మంచి పద్యం వ్రాయగలవారికి, బాగా నటించగలవారికి సన్మానం చేయటమంటే, వారి పట్లగల అభిమానాన్ని వ్యక్తపరుస్తున్నామన్నమాట. ఈ విధంగా చేయటంవల్ల ఇతరులకు పైకిరావటానికి ప్రోత్సాహమిచ్చిన వారమవుతున్నాము" అన్నారు.

గ్రంథపఠనావశ్యకతను నొక్కివక్కాణిస్తూ "ప్రముఖులు తమ అనుభవాలను, సంఘ అనుభవాలను క్రోడీకరించి గ్రంథాలు రచిస్తారు. వాటిని చదివి విజ్ఞానాన్ని పొందాలి. మా తండ్రి శ్రీ కొమర్రాజు వెంకటలక్ష్మణ రావుగారు విజ్ఞాన చంద్రికా గ్రంథములను స్థాపించిన ఉద్దేశాన్ని వివరిస్తూ మల్లంపల్లి సోమశేఖర శర్మ గారన్నమాటలు మరువరానివి" తెలుగుదేశంలో ఉన్న ప్రతిమనిషికి ప్రపంచంలో ఉన్న విజ్ఞానాన్ని అందజేయాలి. అప్పుడే మనస్సు వికసిస్తుంది. శరీరబలం ఒకటే చాలదు. మనోబలం, విజ్ఞానం మానవాభ్యున్నతికి ము

నేటి నిత్య నిర్ధారణలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, ఆగస్టు 22
120- శేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	54-0-0	56-0-0
సెంబర్లు కొ॥	57-0-0	59-0-0
పాంబర్లు కొ॥	65-8-0	69-0-0
మూకలు	32-0-0	40-0-0
వరంగల్ సాం॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	54-0-0	55-0-0
కందులు చిన్నవి	47-0-0	50-0-0
మినుములు	50-0-0	50-8-0
పెసగలు		50-0-0
తెల్లం	42-0-0	51-0-0
పెసర్లు	59-0-0	60-0-0
తెల్లతొన్నలు	39-8-0	40-0-0
పచ్చతొన్నలు		
మిరపకాయలు	150-0-0	185-0-0
నువ్వు	55-0-0	57-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	22-12-0
చింతపండు కొ॥	45-0-0	61-8-0
నల్లవులువలు	88-0-0	89-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
బోధన్ శక్కర (సం॥18)		106-8-0
పెద్దకందిపప్పు	75-0-0	77-0-0
చిన్నకందిపప్పు	68-0-0	70-0-0
పెసరపప్పు	60-0-0	61-0-0
పెసరపప్పు	80-0-0	85-0-0
మినుపపప్పు		65-0-0
లంకపిండి	63-0-0	64-0-0
అముదాలు		

12 శేర్ల మణుగు

అల్లం	8-8-0	9-0-0
యెల్లిగడ్డ	10-0-0	12-0-0
పల్కు మావె		17-0-0
అలుగడ్డలు	5-2-0	5-4-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు వంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్, ఫోన్. నెం. 4890
హైదరాబాదు, ఆగస్టు 22

బంగారం	108-0-0
ఆశోక చీపులు	108-8-0
పవరము	70-0-0
వెండి తు. 100 కి.	182-0-0
చిల్లర తు. 1 కి.	1-18-6

దివాన్‌దేవిడివద్ద గొప్పవేలం

1958 ఆగస్టు 24 వ తేది ఆదివారము ఉ॥ 10 గంటలకు
వేలం జరుపబడును.

వేలారి రకముల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాఫ్టర్లు, బరన్‌యాంగిల్స్ తలుపులు, కిటికీలు, ఇనుప దూలములు, గిర్డర్లు 48 అడుగుల పొడవుగల 4 ఇనుపబలిర్యానిస్, వండల జింక్ షీట్లు, శానిటరీ ఫిట్టింగులు మరియు ఇతర నిర్మాణాత్మకమైన సామగ్రి, ఫర్నిచర్, వ్రాకరి, అలంకరణ వస్తువు, డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు, ఉపయోగించబడిన ఫర్నిచర్, ఫ్యాషన్ డ్రెస్సింగ్ సామానులోని స్త్రీ పురుషులకు పనికివచ్చు దుస్తులు మరియు ఉపయోగకరమైన ఇతర వస్తువులు మున్నగునవి వేలమునకు సిద్ధముగానున్నవి.

1958 ఆగస్టు 23 శనివారం వస్తువులు తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్. నెం. 5111.

6 వ సంయుక్త వారము
ఒ. పి. నయ్యర్ శ్రావ్యమయిన సంగీతముతో
మిత్ర ప్రొడక్షన్స్ "ఫాగున్"

తా॥ మధుబాల, భారత్‌భూషణ్, జీవన్, నిషీ, ధుమల్. కాము.
దర్శకత్వం: బి. మిత్రా.

అశోక్ హైదరాబాద్. లిబర్టి హైదరాబాద్.
మనోహర్ - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
విజయా రిలీజ్
Trupix

నేటి రాత్రి నేటి రాత్రి
పేలాది ప్రేక్షకులు అత్యద్భుతంగా పొగడుచున్న అసమాన చిత్రము.
ఇంపైన సంగీతము, మనోహర నృత్యములతో మిమ్ముల ఆనందపరచు ఉత్తమగాథ.

"యహూది"

తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్ హుసేన్.

-: ఒకే ప్రాయం :-

జమ్‌ఖుడ్ హైదరాబాద్. రాయల్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.

ప్రేక్షకులకు మనవి: పై 3 థియేటరులయందు నేడు, రేపు 4 ఆటలు. 12-15, 3-15, 6-15, 9-30 గం॥

జమ్‌ఖుడ్ మరియు రాయల్ థియేటరులలో 23-8-58 సోమవారము నుండి 28-8-58 గురువారం సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.

(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

రేడియో

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)
42.02 మీటర్లు (7140 కిలోసై)

ఆదివారం, ఆగస్టు 24

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 భక్తి మకరంద్ (ఎ-భ), 7-45 సుగమ్ సంగీత్ (భ), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 8-45 రాధా కె. సుశీర్: భజన్, గీత్ (ఎ-భ), ప్రసారం 1 (తరువాయి)

405.4 మీ (740 కిలోసై)
308.6 మీ (9720 కిలోసై)

9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-45 నేటి వినోద కార్యక్రమము (ఉర్దూ) 10-15 విరామ సంగీతము (భ), 10-20 ఆర్. హనుమంతరావు: గీతావళి (ఎ-భ), 10-30 సోరి నాగభూషణం: వయొలిన్ 11-00 సి. హెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్ర సంగీతము 11-30 ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 చిత్ర జగత్ (భ), 1-00 మరాటీ కార్యక్రమము 1-45 ఎస్. కేశి: వేణువు: (భ), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము (మద్రాస్‌నుండి రిలే). 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామసీమ ఛత్రపతి శివాజీ బుర్రకథ పుట్టా సుబ్బారావు, బృందము ప్రకటనలు' ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ ఛత్రపతి శివాజీ బుర్రకథ (తరువాయి) 7-30 సి. హెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్ర సంగీతము 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 'రేడియో వార్తా వాహిని' 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి శ్రీనాథునితో దేశాటనము ప్రసంగము, వేటూరి ఆనందమూర్తి 9-45 ఎమ్. పెరుందేవి: గీతావళి (భ), 10-00 సోరి నాగభూషణం: వయొలిన్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై.)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తి రంజని: త్యాగరాజ కీర్తనలు బృందగానము 7-00 తె-వా, 7-15 అంబళపుశై సోదరులు: నాదస్వరం (ఎ.భ). 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము ప్రాచీన గురుకుల వాసము ప్రసంగము మద్దులపల్లి సత్యనారాయణశాస్త్రి రఘువంశ కావ్య పఠనము (9 వసర్గ) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ ఐ ఆర్ వాద్యబృందము 1-30 శాస్త్రీయ సంగీత్ (భ), బడేగులాం ఆలీ ఖాన్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ-భ), 2-20 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము (మద్రాస్ నుండి రిలే) 3-00 ప్రకటింపబడును 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామసీమల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి-శ్రోతలడత్తరాలకు జవాబులు 7-40 సుగమ్ సంగీత్: వి. పట్టాభిరామశర్మ 8-00 బలిజేపల్లి రామకృష్ణ 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 శాస్త్రీయ సంగీతము (భ), 9-00 అం-వా, 9-15 సుగమ్ సంగీత్: వి పట్టాభి రామశర్మ 9-30 (హైదరాబాద్‌నుండి రిలే) 9-45 జావళీలు (ఎ.భ), 10-00 బలిజేపల్లి రామకృష్ణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రామన్నపేటలో డాక్టరుకొరత

రామన్నపేట, ఆగస్టు 22

రామన్నపేట తాలూకా స్థానికములో ఒక చిన్న సివిల్ దవాఖాన కలదు. ఈ దవాఖానాలో ఇన్ ఛార్జి పంట్సుకు వసతిలేదు. పైరపీలేనిది ఎప్పుడుకూడ ప్రభుత్వము యిక్కడికి డాక్టరును పంపదు. వాతావరణము మార్పులవల్ల యించుమించు మొత్తం తాలూకాలో అన్ని విధములైన వ్యాధులు ప్రబలి యున్నవి. ఇటువంటి పరిస్థితిలో తాలూకా స్థానికములో నైన ఒక డాక్టరు లేకపోవడము శోచనీయము. యింతకుపూర్వము వున్నటువంటి డాక్టరు బదిలీ అయ్యి మాసములు రోజులు గడిచినప్పటికి వేరే డాక్టరు నియమింపబడలేదు. [ఒ-వి]

హరిజన యువకసంఘ ఎన్నికలు

తంగళ్ళపల్లి, ఆగస్టు 22

తంగళ్ళపల్లి గ్రామములోని హరిజన యువక బృందము తమ సంఘ కార్యకర్తలుగా ఈ క్రింది వారిని ఎన్నుకొనిరి:

అధ్యక్షుడు: గట్టిపల్లి యెల్లయ్య కార్యదర్శి: క్యారం మల్లయ్య, సహాయ కార్యదర్శి: తుమ్మనాగయ్య, కోశాధికారి: సద్దజాను. సభ్యులు: బొలుమల్ల దుర్గయ్య, జి. యెల్లయ్య, తాతాకలిసలహాదారు శ్రీ జి. జి.

"మూడుపూలారు కాయలు కావాలి మా దేశప్రగతి"

మూడువన్నెల జండాకు ప్రణమిల్లుతూ దేశస్థుల స్వాతంత్ర్యోత్సవ నినాదం

హైదరాబాద్, ఆగస్టు 22

గ్రామాలనుండి ప్రతిదినం మాకు అందుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వార్తలను క్లుప్తీకరించి యీ దిగువన పొందుపరుస్తున్నాం:

ముస్తాబాదలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి జాతీయ నినాదములతో ఊరేగింపు తీశారు. శ్రీ ఐ. నరసింగరావు (ప్ర ఉ) జాతీయపతాకను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయి పంపకము జరిగింది. తదుపరి విద్యార్థులకు శ్రీ కె రాజబ్రహ్మయ్య (స ఉ) ఆధ్వర్యమున ఆటలపోటీలు నిర్వహింపబడినవి. శ్రీ. మట్ట రామలింగారెడ్డి (విద్యాకమిటీ కార్యదర్శి) అధ్యక్షతన సమావేశ మేర్పరచబడినది. అందు శ్రీయుతులు యమ్ కృష్ణమూర్తి, వి. హనుమయ్య, వి. అచ్యుతరాజు స్వాతంత్ర్య ప్రాముఖ్యమును గూర్చి ప్రసంగించారు. వ్యాసరచన, సంగీత వక్తృత్వ పోటీలు నిర్వహింపబడినవి. సమావేశాంతమున విజేతలకు బహుమతులు శ్రీ రామలింగారెడ్డి పంచనైనవి. కె పి.యస్. ఆచారి దళమువారు స్వాతంత్ర్య చరిత్రను బుర్రకథ రూపముగా వినిపించారు.

రేపాల గ్రామంలో (మునగాల పరగణ) స్వాతంత్ర్య దినోత్సవం అతి వైభవంగా జరుపబడింది. ఉదయమే ఊరేగింపు తర్వాత గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకం ఎగుర వేయబడింది. ఆ తర్వాత బడిపిల్లల ఆటల పోటీలు జరిగాయి.

సాయంత్రం పంచాయతీబోర్డువారి పక్షాన బహిరంగసభ జరిగింది. పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ ముదిరెడ్డి సోమిరెడ్డి సభ కధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె.యల్. నరసింహారావు, సుంకర లక్ష్మి నర్సయ్య, కొల్లు వరప్రసాద్ ఉపన్యాసాలిచ్చారు. ఉదయము జరిగిన ఆటలపోటీల్లో గెలిచిన వారికి శ్రీ యలకారంగారెడ్డి బహుమతులు పంచిపెట్టారు

ఆ తర్వాత రేపాల గ్రామవెలుగు నాట్యమండలివారు, జగన్నాధపురం విద్యార్థులు నాటక, నాటిక ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమాలకు వివిధ గ్రామాలనుంచి వేలాదిప్రజలు హాజరయ్యారు.

కనకమామిడిలో పాఠశాలలో పాధ్యాయులు విద్యార్థులు ప్రభాత్ ఫేరీ జరిపిరి. పాఠశాలావరణములో జండావందనము జరిగెను. పాఠశాల భవనము చక్కగా అలంకరించబడెను. నేలమీద భారతదేశ పటము పలుగు రాళ్ళతో అమర్చిరి త్రివర్ణ మ్రుగ్గువేసిరి. శ్రీ సత్యనారాయణరెడ్డి పతాకమును ఎగురవేసిరి. పిదప శ్రీ టి.ఎం. శాస్త్రి (వి.ఎల్ డబ్ల్యు) ప్రసంగించిరి. సహ ఉపాధ్యాయులైన శ్రీ యాదగిరిరెడ్డి ఎ.ఎస్. డేవిడ్ మాట్లాడిరి. గ్రామ కమ్యూనిటీ హాల్ వద్ద జండావందనము జరిగెను. ఒకగంట వరకు శ్రమదానం జరిగెను. పిదప ముగ్గుల ప్రదర్శన సందర్శనము జరిగెను. పసిపాపల ప్రదర్శన పోటీ జరిగెను. మధ్యాహ్నం విద్యార్థులకు ఆట పోటీలు జరిగెను. సాయంకాలం పశు ప్రదర్శన జరిగెను. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరంపై చిన్న నాటిక వేసిరి. బహుమతు లీయంగబడెను.

వెలుగుపల్లిలో ఉదయం ఊరేగింపు జరిగింది. పి. వెంకట్రాంరెడ్డి జాతీయ గీతాలు పాడారు. స్వతంత్ర దినోత్సవము గురించి శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షతన ఆమంచి సోమయ్య [మండల కాంగ్రెసు అధ్యక్షుడు] వి. జగదీశ్వర్ వై. యాదగిరిరెడ్డి, పి. శంకరరెడ్డి. పి. శేషగిరిరావు [ప్రధానోపాధ్యాయుడు] వుపన్యసించారు. తరువాత ఆటల పోటీలు జరిగినవి. పంచాయితీ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. అనంతరెడ్డి బహుమతులు పంచిరి.

మేడ్‌చల్ బేసిక్ ట్రేనింగ్ స్కూల్‌లో స్వాతంత్ర్యోత్సవ దినసందర్భముగా ఉపాధ్యాయులు ఉదయము ప్రభాతఫేరీల నిర్వహించిన పిమ్మట జాతీయ పతాకమును ప్రధానోపాధ్యాయులు శ్రీ ప. వెంకటేశ్వర్లు ప్రతిష్ఠించిరి. పిమ్మట తహశీల్ కార్యాలయములో గాంధీస్మారకనిధి ప్రతినిధులు శ్రీ యన్ సుబ్బరాజు అధ్యక్షతలో తెలుగు, హిందూస్తానీ భాషలలో కవిసమ్మేళనము జరిగెను. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యన్. వెంకట్రామారెడ్డి ప్రారంభోపన్యాసము గావించిరి. రాత్రి టవున్ మున్సిపాల్టీ వద్ద నిర్మింపబడ్డ ప్రత్యేక వేదికపై బేసిక్ ట్రెయినింగ్ ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమమును ప్రదర్శించిరి.

బొంబాయిలోని ఆంధ్ర సారస్వత పరిషత్తుశాఖ తరఫున స్వాతంత్ర్యోత్సవం పరిషత్తు కార్యాలయములో శ్రీ వి. సిద్ధిరాము అధ్యక్షతన జరిగెను ప్రథమ: శ్రీ వి. రామచంద్రం శ్రీదాసరి లింభాది ప్రసంగించిరి పిమ్మట అధ్యక్షులు మాట్లాడుతూ దేశములో భాషారాష్ట్రములు యేర్పరచడము కొన్ని రాష్ట్రములవారికి నిరుత్సాహంగా ఉండుట చూలావిచారకరముగా ఉన్నదనీ జర్మను, అమెరికా ఫ్రాన్సు మొదలగు విదేశములు స్వాతంత్ర్యదినమనగా ఒక గొప్పపండుగమాదిరిచేయుచునున్నారని నుడివిరి. పరిషత్తు కార్యదర్శి శ్రీ సిరుసిల్ల లక్ష్మణ కృతజ్ఞతలు తెల్పిరి.

వరంగల్లులో భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం [హన్మకొండ]లో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యెన్. యెతిరాజారావుచే జండా వందనం జరుపబడినది. శాసనసభ్యులు శ్రీ వెంకటరామ నరసయ్య, శ్రీమతి కనకరత్నమ్మ జిల్లాకాంగ్రెసు కార్యదర్శులు శ్రీ యన్. రామాచారి, శ్రీ డి. మాధవరావు తదితర మండల కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొనిరి. జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు స్థానిక వివిధ మండల కాంగ్రెసు కమిటీల వార్డులలో జండావందనం జరిపిరి. కాజీపేట జాగీర్, జిల్లావిద్యాబాహ్యుల సంఘం, శివనగర్ మండల కాంగ్రెస్ కమిటీ, వరంగల్ జిల్లామండల కాంగ్రెసు కమిటీ మరియు అవేక లేబర్ మరియు హరిజన కాలనీలలో జిల్లా అధ్యక్షులు శ్రీ యన్. యెతిరాజరావుచే పతాక వందనం జర్పబడినది. రాత్రి ఉరుసు కరీమాబాద్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ యన్. యెతిరాజరావు పాల్గొని, తమ సందేశము నిచ్చుచు ఈ 11 సంవత్సరముల కాలములో కాంగ్రెసు ప్రభుత్వంచే నిర్వహింపబడిన అభివృద్ధి పనులు మరియు ఈ 18 నెలలనుండి శ్రీ నీలం సంజీవ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బస్సురూట్ల జాతీయకరణ, భూసంస్కరణలు మరియు పంచాయితీ సమితులు ఏర్పాటు చేయటములో చూపిన కార్యాదక్షతను విపులముగా వివరించిరి. ఈ సభలో ప్రదేశ్ యువజన కాంగ్రెసు అర్గనైజర్ శ్రీ జనార్దన్ రెడ్డి పాల్గొని తమ సందేశాన్నిచ్చారు.

పూడూరు గ్రామములో గ్రామ పంచాయితీ కార్యాలయము, ప్రాథమిక పాఠశాల పరీక్ష ప్రాథమిక పాఠశాల గౌరావరము, కట్లకీ ఇండస్ట్రీజ్ కార్యాలయము ఖాదీ కార్యాలయములతర పున, బాజాభజంత్రీలతో ఊరేగింపులు జరిగినవి. పతాకారోహణము చేయబడినది తర్వాత గ్రామ పంచాయితీచే ఏర్పరచబడిన పురోద్యాన వనమునందు సభ ఏర్పరచబడి స్వాతంత్ర్య దినోత్సవముగురించి పలువురు ఉపన్యసించిరి. గ్రామ సర్ పంచ్ "మన గ్రామాభివృద్ధి కావలెనంటే మనమందరము ఏకీభవించి విద్య, వ్యవసాయము, కుటీర పరిశ్రమలు, పారిశుద్ధ్యము, మొదలగు కార్యక్రమముల పంక శ్రద్ధచూపుట అత్యవసరము. చేటి మన దేశాభివృద్ధి గ్రామములపైననే ఆధారపడియున్నది. మన మందరముకష్టించిఅధికాహారోత్పత్తికిగాను, అంటరాని తనము రూపుమాపుటకుగాను తోడ్పడవలయును. ఆనాడే మనము గ్రామరాజ్యమును స్థాపించుకొన్నవారమౌతాము. నిజముగా ఆ గ్రామరాజ్యమే రామరాజ్యమనిపించుకొనును. "స్వాతంత్ర్యదినోత్సవము ప్రతిసంవత్సరము కంటె ఈ సంవత్సరము మిక్కిలి విజయవంతముగా నొనర్చినందులకు ప్రతి కార్యాలయముచారలకు, ప్రజలకు కృతజ్ఞతలను తెలుపుచున్నాను" అని ఉపన్యాసము కావించిరి.

విద్యార్థులకు, పౌరులకు, తదితరులకు తీపి పంచబడెను. మధ్యాహ్నం ఆటలలో గెలిచిన విద్యార్థులకు, పౌరులకు, శ్రీ వెంకటరామారావుదేశాయి అధ్యక్షతన బహుమతులు పంచబడెను. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి.

మీర్‌ఖాన్‌పేట ప్రభుత్వ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఉత్సవము అతివైభవముగా జరిగెను. పతాకారోహణము ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. భగవాన్ రావుచే చేయబడెను బాలబాలికలకు మిఠాయి పంచబడెను ఆటలపోటీలుజరిగెను. రాత్రిసాంస్కృతిక కార్యక్రమము జరిగెను. శ్రీ సి. భగవాన్ రావు ఉత్తమనటుడు కుమారి సి వత్సల, చంద్రకళ, మనోహర, భారతి ఉత్తమ నటీమణులని ప్రశంసించబడిరి. ప్రధానోపాధ్యాయునిచే బహుమానములు పంచబడెను.

ఇల్లెందు పట్టణములో యిల్లెందు తాలూకా తహశీల్దారు శ్రీ నరసింహారావు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దమ్మిలాలు ఆధ్వర్యమున పిల్లల ఊరేగింపుతోను, పతాకోత్సవములతోను, జాతీయ గేయములతోను సభలు సమావేశాలతోను స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగినది ఏనుగుపైన జండాను ఎత్తి ఐదు తెల్లనిగుర్రములు కదం తొక్కుచూ నడచుచుండగా విద్యార్థులు అధికారులు, అనధికారులు, ప్రజలు వేలసంఖ్యలో పాల్గొని ఊరేగింపుగా బయలుదేరి శ్రీ నేతాజీ, పండిట్‌జీ సర్దార్ పటేల్ విగ్రహములవద్ద జాతీయపతాకములు ఆవిష్కరించిరి. గాంధీ మహాత్ముని విగ్రహంవద్ద స్థానిక తహశీల్దారు జాతీయ పతాకమును ఆవిష్కరించిరి. తాలూకా కాంగ్రెసు కార్యాలయ భవనవద్ద అధ్యక్షులు శ్రీ దమ్మిలాల్ పతాకావిష్కరణ జరిపిరి. గాంధీచౌకులో బహిరంగ సభ జరుపబడినది. సాయంత్రం జగదాంబ టాకీస్‌లో బీదలకుఅన్నదానం కావించబడినది. సాయంత్రం వర్తక సంఘం వారిచే బాణసంచా కాల్చబడింది.

చిట్యాల గ్రామంలో యూనిట్ కాంగ్రెసు ఆఫీసునందు నార్కట్‌పల్లి మండలాధ్యక్షులు శ్రీ పంతంగి హనుమంతరావు ఆధ్వర్యంలో ఉదయం ప్రభాతఫేరి ప్రార్థనాగీతాలతో జండా వందనం చేయబడినది.

తిప్పర్తి గ్రామంలో ఉదయంపంచాయతీ కార్యాలయంవద్ద పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ యం. లక్ష్మీనరసింహారావు జాతీయపతాక వందనము జరిపిరి. పిమ్మటఊరేగింపుద్వారా మండల కాంగ్రెసు కార్యాలయానికి పోగా మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గడ్డం చెన్నకృష్ణారెడ్డి జండావందనము జరిపిరి. యువజనక్రీడ్బృందనీలాయల్లయ్య. స్కూలువద్ద ప్రధానోపాధ్యాయులు జండా వందనం జరిపిరి. ఆటలపోటీలునిర్వహించబడినవి. గెలుపొందిన విద్యార్థులకు పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ యం. లక్ష్మీనరసింహారావు బహుమతులను పంచిపెట్టిరి.

వెన్నంపెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉదయము ప్రభాతఫేరి జరిగినది. పాఠశాలముందు శ్రీ పి. మాధవరెడ్డి (సర్ పంచు) చే ధ్వజారోహణము జరిగినది. బాలురు జాతీయ గీతము పాడిరి. తర్వాత సభజరిగినది. శ్రీ డి. దామోదర్ (ప్రధానోపాధ్యాయుడు) శ్రీ యాదగిరి, శ్రీ చంద్రయ్య (సహాయోపాధ్యాయులు), శ్రీ కృష్ణమూర్తి తదితర పురప్రముఖులు స్వాతంత్ర్య సముపార్జనము, దాని విలువ, జాతీయ ప్రణాళికలవల్ల దేశాభ్యున్నతి శ్రీ నెహ్రూ పంచశీలవారి అమోఘ దేశసేవ, తదితర విషయములనుగురించి మాట్లాడిరి. తర్వాత బాలురకు మిఠాయి పంచబడినది. సాయంత్రం బాలుర ఆటల పోటీలు జరిగినవి. ఆటలపోటీలలో [illegible] వారికి శ్రీ మాధవరెడ్డిచే బహు[illegible]ములు పంచబడినవి.

పలుతావుల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు

[ఈసారి భారత స్వాతంత్ర్య దినోత్సవం వాడవాడలా జరిగిన వార్తలు మాకింకనూ అందుతూనే ఉన్నాయి. ప్రతిచోటా ఉత్సాహంతో గ్రామస్థులంతా ప్రభాతఫేరీలు, జండా వందనాల్లో పాల్గొన్నారు. అధికారులు, అనధికార ప్రముఖులు దేశప్రగతికై ప్రజలు కావించవలసిన త్యాగాన్ని కృషినిగురించి ఉద్బోధించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడలు నిర్వహింపబడ్డాయి ఈ వార్తలన్నీ ఉత్సాహంతో ఆయా గ్రామాలనుండి మాకందజేసినవారిని అభినందిస్తూ స్థలాభావంవల్ల ఇకపై ఉత్సవాలు జరుపుకొన్న ఊర్ల పేర్లనుమాత్రమే ప్రకటించగలుగుతున్నందుకు క్షమించ ప్రార్థన సం॥]

భువనగిరి [విశ్వకర్మ హాస్టల్], పోల్కంపల్లి, అక్కవరం, నారాయణపురం, దాచవరం, యూసుఫ్‌పేట, వలిగొండ (మండలి కాంగ్రెసు), దామెర [చేనేత సహకార సంఘం పంచాయత్ సమితి], ఆలూరు, తాడికొండ, రామన్నపేట, చాగల్లు, బొల్లికుంట, అర్జున్‌పట్ల, పెదవంగర, ఎల్లారెడ్డి, బంట్వారం, జగిత్యాల [బహుళార్థ సాధకోన్నత పాఠశాల], కొంతాల్‌పల్లి, మోతెగణపురం, మహ్మదాబాద్, దౌల్తాబాద్, హుస్నాబాద్, పెద్దపల్లి, రేగళ్ళ, ప్రజ్ఞాపురం, మిట్టదొడ్డి, సిద్దిపేట, ధారూర్, పరుపల్లి, ఉడిత్యాల, నార్సింగి, చౌటుప్పల, రావంచ, శాయంపేట, వాగారం, కొల్లాపురం, కొత్తకోట, చినకొందూరు, కొత్తగూడెం, అల్వాల, బొల్లారం, మున్నగు గ్రామాలు.

దన్నవాడ, కట్టంగూరు, వరంగల్, [బాలభట సంఘం].

.....

యువజన సంఘ స్థాపన

[ఒ.వి] వేలేరు, ఆగస్టు 22

వరంగల్ జిల్లా వేలేరుగ్రామంలోని యువజనులందరు కలిసి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున "యువజన సంఘము"నకు ప్రారంభోత్సవం జరిపినారు.

నైట్ స్కూలు గ్రంథాలయములకు కూడా ప్రారంభోత్సవం జరుపబడింది. ఆ సందర్భమున సి సంఘ ఎన్నికలు కూడా జరిగినవి. శ్రీ వి. నిరంజనరావు అధ్యక్షులుగా, శ్రీ రాజయ్య ఉపాధ్యక్షులుగా: శ్రీ ఎ. వీరభద్రయ్య కార్యదర్శిగా, శ్రీ య. వైకుంఠమ్ సంయుక్త కార్యదర్శిగా, శ్రీ జి సుదర్శన్ కోశాధిపతిగా ఎన్నుకోబడినారు

గ్రామ వార్తలు

గ్రామీణ కళావృత్తి పరిశ్రమల కేంద్ర స్థాపన

గోకినేపల్లి, ఆగస్టు 22

పాలేరుబ్లాకు గోకినేపల్లి గ్రామములో ఆగస్టు 15 న గ్రామీణ కళావృత్తి పరిశ్రమల కేంద్రమునకు ఖమ్మం జిల్లాకలక్టరు శ్రీ పి.సి జేమ్సు ప్రారంభోత్సవము జరిపిరి. పతాకోత్సవము శ్రీ టి వి. రత్నాకరరావు [వి. డి. ఓ] చే చేయబడినది. ఈ కేంద్రములో వడ్రంగము, తోలుపరిశ్రమ నవీనపద్ధతులతో శిక్షణ గరుపబడును. ఒక్కొక్క పర్యాయము ఆరుమాసములు 24 మందికి శిక్షణ యివ్వబడును శిక్షణ కాలమందు మాసమునకు 2 రు. వేతన మివ్వబడును. ఈ పథకముక్రింద సాలుపరి 25 వేల రూపాయలు వ్యయమగును

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ సభకు అధ్యక్షత వహించిరి- తొలుత ఖమ్మం జిల్లా పరిషత్ మల ఉపాధికారి శ్రీ వెంకటేశ్వరరావు కేంద్రము ముఖ్యోద్దేశము, దాని కార్యక్రమమును విపులీకరించిరి. పలువురు పెద్దలు వుపన్యసించిరి.

తదుపరి కలక్టరు సమక్షమున మహిళామండలిఅధ్యర్యమున మహిళా మండలి కార్యకలాపములు, చరఖా పరిశ్రమ ప్రదర్శించబడినవి.

—...

విద్యార్థి సంఘ ఎన్నికలు

రామన్నపేట, ఆగస్టు 22

శ్రీ యాకోబ్ ఎమ్.ఎ.బి.ఇ.డి. (ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన రామన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు సమావేశమై ఈక్రింది విద్యార్థిసంఘ కార్యవర్గములు ఎన్నుకొనిరి.

కె పరీక్షన్: అధ్యక్షులు, ఎమ్ క్రిష్ణారెడ్డి ఉపాధ్యక్షులు, కె మల్లారెడ్డి కార్యదర్శి, కె జనార్దన్ సహాయకార్యదర్శి' కె. శంకరయ్య కోశాధిపతి, ఇరువయి మంది కార్యవర్గ సభ్యులు వివిధ తరగతులనుండి ప్రతినిధులుగా ఎన్నుకోబడిరి.

జనరల్ కాప్టెన్‌గా టి. జనార్దన్ గంథాలయ కార్యదర్శిగా జి. మురహర్ రెడ్డి సాంస్కృతిక ప్రదర్శనశాల కార్యదర్శిగా కె. మధుసూదనరావు విజ్ఞానయాత్ర కార్యదర్శిగా [illegible] రామయ్య [illegible]

జనతా గ్రంథాలయ వార్షికోత్సవము

నరసింహాపురం, ఆగస్టు 22

జనతా గ్రంథాలయ అష్టమ వార్షికోత్సవంస్వాతంత్ర్యదినోత్సవసందర్భంగా జరిగిఈదిగువవారుఎన్నికైనారు:

అధ్యక్షులు వల్లూరి మోహనరావు ఉపాధ్యక్షులు పాలువాయిగంటయ్య, కార్యదర్శి: కొలిశెట్టి రాజారావు, ఉ

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

యజమానుల వాటాను ప్రస్తుతానికి పెంచేదిలేదని భీమాసంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం కింద వైద్యసౌకర్యాలు భీమాదార్ల కుటుంబాలకు విస్తరింపచేసే ప్రాంతాలలోని యజమానులు చెల్లించే ప్రత్యేక మొత్తాన్ని ప్రస్తుతానికి పెంచ నవసరం లేదని ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ నిర్ణయించింది. ఈ పథకం అమలులో వున్న ప్రాంతాలలో యజమానులు తమ వాటాకింద వేతనాల బిల్లు మొత్తంలో నూటికి 1 1/4 వంతులు చెల్లిస్తున్నప్పటికీ ఈ వాటాను నూటికి 4 3/4 వంతులకు పెంచవచ్చునని చట్టరీత్యా నిర్ణయించారు. అయితే యీ కారణంచేత యితర ప్రాంతాలలో ఈపథకం నిర్వహణను వాయిదా వేయరాదనీ, భీమాచేసిన స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలకింద కార్మికునికి వచ్చే పూర్తి సగటు వేతనం యివ్వాలని కూడా నిర్ణయించారు. ప్రస్తుతం సగటు వేతనంలో సగం, లేక 12 అణాలు ఏది ఎక్కువైతే అది యివ్వడం జరుగుతోంది. ఈచట్టం కింద వైద్య సౌకర్యాలను కల్పించవలసిన ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదికాబట్టి, నిర్ణీత ప్రమాణాల మేరకు అస్పత్రులను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సంస్థ కోరింది.

అసెంబ్లీ నేషనలిస్ట్‌పార్టీ పునరుద్ధరణ

హైదరాబాద్, ఆగస్టు 21

ఇటీవలగా రద్దు కావించబడి తిరిగి పునరుద్ధరించబడిన అసెంబ్లీ నేషనలిస్టు పార్టీని నేడు స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు పరిగణించారు.

పునరుద్ధరింపబడిన నేషనలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు. డిప్యూటీ నాయకుడుగా శ్రీ వి. పి. శేషారెడ్డి, కార్యదర్శిగా శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, విప్‌గా శ్రీ రామారెడ్డి ఎన్నికైనారు.

ఈ పార్టీకి 15 గురి సభ్యత్వం ఉంది.

[ఎ-ఎన్-ఎస్]

లేఖావళి

వక్తృత్వ వ్యాసరచన పోటీలు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ యువక సమాజఉత్సవాల సందర్భమున 13-8-58 నాడు హైదరాబాదులో వివేకవర్ధిని కళాశాలలో వక్తృత్వ వ్యాసరచనపోటీలు ఏర్పరచబడి యుండెను. అందు విశ్వవిద్యాలయములనుండి, కళాశాలల నుండి, ఉన్నతపాఠశాలలనుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొనిరి. పోటీలో పాల్గొను విద్యార్థులనుండి ప్రవేశ రుసుముకూడా తీసుకొనబడినది.

వక్తృత్వ పోటీలు సక్రమముగానే నడచినవి. కాని పోటీని పరిశీలించిన పరీక్షాధికారుల నిర్ణయము న్యాయ సమ్మతముగాలేదు. వారు సాధ్యమైనంతవరకు తమ విద్యాలయములనుండి వచ్చినవిద్యార్థులనే ప్రథమ, ద్వితీయ బహుమానార్హులనుగా నిర్ణయించిరి. పెద్దలగు పరీక్షాధికారులే ఇట్లు ప్రవర్తించినచో ఇతర విద్యాలయములనుండి వచ్చిన సమర్థులును, యోగ్యులును అగు విద్యార్థులు నిరుత్సాహులై ఇకముందు జరుగబోయే కార్యక్రమాలలో పాల్గొనని చ్చగించరు.

ఇంతకంటె చిత్రమైనవంధాలో జరిగినదిటెలుగువ్యాస రచనాపోటీపరీక్ష. ముఖ్యముగానిందు ఉన్నతపాఠశాలల నుండివచ్చిన విద్యార్థులు, విద్యార్థినులే పాల్గొనిరి. కాగితములు చేతిలో పడగానే నిర్ణీత సమయమువరకు ఏదో నాలుగైదు వాక్యములను వ్రాసిన పోటీదారులున్నారు. వారిలోపేర్కొన దగినవారు ఇద్దరు విద్యార్థినులు. విద్యార్థులు తమ రచనాశక్తినంతటనీ వినియోగించి వ్యాసరచనను సాగించిరి.

తర్వాత రెండు రోజులలోఫలితములను ప్రకటించారు. అందరినీ ఆశ్చర్యపూరిత మనస్కులగావించినదీ పోటీ ఫలితములప్రకటన. ప్రథమ బహుమానమును పొందవలసిన యోగ్యతను కలిగిన ఒకానొక విద్యార్థి తృతీయ స్థానము నాక్రమించినాడు. వ్యాసరచన అంటే ఏమిటో తెలియని ఆ విద్యార్థినులిద్దరే ప్రథమ, ద్వితీయ స్థానములను సంపాదించినారు.

ఆపోటీని కేవలము విద్యార్థినులకే [illegible]ంచక విద్యార్థులను కూడా [illegible]పెందులకు? విద్యార్థినుల [illegible]మాపే గౌరవము మ చాలా శ్రద్ధగా పాటిస్తున్నారు పాపమీ పరీక్షకులు!

కావున సహృదయులును, విద్యాధికులును, న్యాయాన్యాయ విచక్షణులును అగు పెద్దలు ఇకముందు ఇటువంటివి జరుగకుండా చూచి, తగు శ్రద్ధతో పోటీలు నిర్వహింతురని వాప్రార్థన.

ఇట్లు
ఒక పోటీదారుడు

కుక్కబుద్ధి పాఠం: జవాబుకు జవాబు

ఆర్యా!

గోలకొండ పత్రికలో 12వ తేదీన నేను వ్రాసిన లేఖకు 21వ తేదీన శ్రీ టంకసాల నరసింహారావుగారు వ్రాసిన జవాబును చూచితిని.

ఆయన అసలు విషయం దాటవేసినారు. "అధమజాతి ఉన్నతస్థితి ఎరుగునే" అని స్పష్టముగా ఆ పాఠంలో కలదు. అదేకదా ఈ పాఠము బోధించుచున్న నీతి! "అధమజాతి ఉన్నతస్థితి ఎరుగదు" అను నీతి బోధించుటకే ప్రత్యేకముగా ఈ పాఠము వ్రాయబడినట్లు స్పష్టమగుచున్నది- ఆయన ఉదాహరించిన "అల్పబుద్ధి వానికధికారమిచ్చిన "అను వేమన పద్యంలో కుక్కను అల్పబుద్ధికి, నేను అన్నట్లు లేకితనమును, చెప్పిరేగాని విశ్వాస ఘాతుకత్వమునకు కాదు.

ఈ పద్యపాఠము స్పష్టముగా విశ్వాస ఘాతుకత్వమే సూచించుచున్నది. "విశ్వాస ఘాతుకత్వమునకు పాల్పడినది కుక్కరూపములో కాదు. అది శరభ రూపముపొందిన తర్వాతనే" అని శ్రీ నరసింహారావుగారు అన్నమాట సరిగాదు. ఈపద్య భాగములో కుక్క అధమజాతిదిగను, శరభము ఉన్నత జాతిదిగను వర్ణించబడినది. శరభ రూపముపొందినను అది కుక్కయే. దానికి శరభత్వము ఎట్లు వచ్చును? అధమజాతి ఔన్నత్యము ఎప్పుడు ఎరుగగలదు? అని స్పష్టముగా ఈ పద్యపాఠము బోధించుచున్నది. అందువల్ల యిది స్పష్టముగా జాతినిందనే సూచించుచున్నది. కాగా "ఇది గొప్ప నీతిదాయకము" అని శ్రీ నరసింహారావుగారు అనుటహాస్యాస్పదము.

"అల్పత్వమనునది మానసికముగాని, జాతిదృష్ట్యా కాదేరు" అని శ్రీ నరసింహారావుగారు అనిరి. అగుచో "అధమజాతి" అని ఏల స్పష్టముగా వ్రాయవలసివచ్చెను? జాతి నింద ఉద్దేశ్యము కానిచో వేమన అన్నట్లు "అల్పబుద్ధి" అని అనవలసియుండును. లేక అధమబుద్ధి అని అనవలసి యుండును. అధమజాతికి ఔన్నత్యము వుండదా? గుణము జాతినిబట్టి వుండునా?

కాగా నేను లేఖలో వ్రాసినట్లు కుక్కకు విశ్వాస ఘాతుకత్వమును అంటగట్టుచున్న ఈ పాఠము అనౌచిత్య దూషితము కనుకను అధమజాతి ఔన్నత్యము ఎరుగదు అను అబద్ధ నీతిని బోధించుచున్నందువల్లను, ఈ పాఠము జాతినిందా దూషితమని మనవి చేయుచు ఈ పాఠము పుస్తకమునుండి తొలగించవలసిందిగా ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
యస్. ఆర్. నరాశ్రీవుల
8-6-422 హిమాయత్‌నగర్
హైదరాబాద్.

రాష్ట్ర హైకోర్టు

[మొదటి పేజీ తరువాయి]

కేంద్రగ్రాంట్లు-ఋణాలు

చేతి పరిశ్రమల అభివృద్ధికై 56-57లో కేంద్రం రు.92.021 గ్రాంటుగాను రు. 158456 లు ఋణంగాను 57-58లో రు. 109540 గ్రాంటుగాను రు. 178000 ఋణంగాను ఇచ్చిందనీ 16 చేతివృత్తుల స్కీములపై యీధనం వెచ్చింపబడిందనీ శ్రీ రామ్మూర్తి ప్రశ్నకు మంత్రి శ్రీ భగవంతరావు సమాధానం ఇచ్చారు.

పారిశ్రామిక తీర్పులు

పారిశ్రామిక న్యాయస్థానంవారు 1956 ఏప్రిల్ నుండి 1957 మార్చివరకు 50 తీర్పులు ఇచ్చారనీ ఏప్రిల్ 1957 నుండి మార్చి 1958వరకు 47 తీర్పులు ఇవ్వబడ్డాయనీ వీటిలో 28 కార్మికులకు అనుకూలంగా 14 యజమానులకు అనుకూలంగా మరో 18 ఆటూ ఇటూగా ఉన్నాయనీ ఇక 57-58లో తీర్పులైతే 33 కార్మికానుకూలంగా 8 యజమానానుకూలంగా, 6 ఆటూ ఇటూగా ఉన్నాయనీ కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఒక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

గోదావరిపై వంతెన

కేంద్ర రోడ్ నిధ్యు నిధినుండి భద్రాచలం వద్ద గోదావరి వంతెనకై 32.75 లక్షలు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిందనీ ఇంకా జవాబు రాలేదనీ ఇది కేంద్ర స్కీముగా పరిగణించి మరో 32.75 లక్ష లివ్వాల్సిందిగా కోరితే అసహాయతను వెల్లడించారనీ రవాణా మంత్రి శ్రీ నరసింగరావు శాసనసభలో తెలిపారు.

నాగార్జున సాగర్‌లో రిక్రూటింగ్ మెంటు

శ్రీ వాగిరెడ్డి అడిగిన సమాధానానికిగాను శాసనసభలో కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ఒక ప్రకటన చేస్తూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద పనిచేసే 58 మంది టెంపరరీ మేస్త్రీలకు 62 గురు హెల్పర్లకు రిక్రూటింగ్ మెంటు నోటీసులివ్వబడ్డాయన్నారు. 74 వ నిబంధన ప్రకారం యీ సమాచారం ఇవ్వబడింది.

భూమి దురాక్రమణ జరిగితే బేదఖలీలు

పేద, ధనిక తారతమ్యం ఉండదని మంత్రి వివరణ: రెండు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 22

మద్రాసు భూమి దురాక్రమణ (ఆంధ్రప్రదేశ్ విస్తరణ-సవరణ) బిల్లు సెలెక్టు కమిటీ నివేదించిన తీరులోను, మద్రాసు రెవెన్యూ విచారణలు (ఆంధ్రప్రదేశ్ విస్తరణ-సవరణ)బిల్లును నేడు రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. రేపు శాసనసభ అఖరు దినం సమావేశమై అనధికార తీర్మానాలను పరిశీలిస్తుంది.

నేడు ఆమోదింపబడిన రెండు బిల్లుల్ని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రతిపాదించారు.

భూమి దురాక్రమణ బిల్లు ద్వారా ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో ఉన్న తేడాలు తొలగింప బడ్డాయి. ఇంతవరకూ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు వద్దగల అధికారాలు యీబిల్లు ద్వారా తాసిల్దారుకు సంక్రమించి అనధికారంగా భూముల్ని సేద్యం చేస్తున్న వారిని బేదఖలీ చేయడానికి లేదా చేలమీద ఉన్న పంటను జప్తు చేయడానికి తాసిల్దారుకు యీ బిల్లు అధికారమిస్తున్నది. ఈ చట్టం ప్రకారం ఏదైనా చర్య జరగాల్సివస్తే దిగువఅధికారుల్ని రప్పించి వారి రికార్డుల్ని శోధించడానికి ఆ పిమ్మట ఉత్తర్వులివ్వడానికి కూడా అవకాశం కల్పించబడింది.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి(కమ్యూ) యీ బిల్లుపైమాట్లాడుతూమద్రాసుచట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయడముతో తెలంగాణాలో కలెక్టర్లకు కొత్తగా అధికారాలిస్తున్నారనీ దీనివల్ల అనాదిగా ప్రభుత్వ భూముల్ని సేద్యము చేస్తున్న భూములేనివారిని కూడా తొలగించడం జరుగవచ్చుననీఅన్నారు శ్రీ ప్రగడ కోటయ్య (కాం) బిల్లును పూర్తిగా బలపరిచారు. శ్రీ పి. నరసింగరావు (సోష) తాసిల్దార్లను పెద్ద భూస్వాములు లోబరుచుకోవచ్చుననీ కాగా తాసిల్దార్లకిచ్చిన అధికారాల వల్ల అక్రమబేదఖలీలు జరుగవచ్చుననీ అన్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) కనీసం పేద రైతులైనా యీబిల్లు వర్తింపకుండాచేయాలన్నారు.

చర్చకు శ్రీ కళా వెంకట్రావుజవాబిస్తూ యీ బిల్లు భూమి దురాక్రమణలకు సంబంధించినదేననీ కాని చర్య మాత్రం ప్రభుత్వభూమి కేటాయింపు పద్ధతిమీద సాగిందనీ కాని బేదఖలీలప్పుడు ప్రభుత్వం పేద, ధనిక తారతమ్యం చూపజాలదనీ పేర్కొన్నారు.

ప్రతిపక్ష సవరణలన్నీ త్రోసివేయబడగా బిల్లు ఆమోదింప బడింది.

తరువాత మద్రాసు రెవెన్యూ విచారణలు (రాష్ట్ర విస్తరణ-సవరణ) బిల్లుపై చర్చజరిగింది రెవెన్యూ పరిపాలన వ్యవహారాలు, ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన వ్యవహారాల విషయంలో ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లోని చట్టాల్లోగల తేడాల్ని యీ బిల్లు తొలగిస్తున్నది. తెలంగాణాలో ఉన్న చట్టం ప్రకారం విచారణలు అధికారులే జరుపాలి. ఇప్పుడు ఈబిల్లు ద్వారా విచారణలు కమిటీలద్వారాగాని ఇతర అధికారులద్వారాగాని కూడా జరుగవచ్చు.

ఈబిల్లు అసెంబ్లీ గత సెషన్‌లోనే ప్రవేశపెట్ట బడింది. కాని దీన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘానికి నివేదించాలా అక్కరలేదా అన్న సమస్యపై గవర్నరు అభిప్రాయం కోరారు. గవర్నరు అక్కరలేదని తెలిపారు.

కొద్ది చర్చజరిగి ప్రతిపక్ష సవరణలు వీగిపోయి బిల్లు ఆమోదింప బడింది. (యు.పి ఐ)

ఐక్యరాజ్య సమితి దళాల నిలుపుదల

కూడదనీ బ్రిటిష్ దళాలే ఉండాలనీ హుస్సేన్ రాజు వివరణ

అమ్మాన్, ఆగస్టు 22

జోర్డాన్ రాజు హుస్సేన్ నిన్న నొక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ బ్రిటిష్ దళాలకు బదులు జోర్డాన్‌లో ఐక్యరాజ్య సమితి దళాల్ని ఉంచడానికి జోర్డాన్ ప్రభుత్వం అంగీకరించబోదని తెలిపాడు.

అంతర్జాతీయంగా తీవ్రత సడలనంత వరకు జోర్డాన్‌లోని బ్రిటిష్ దళాల్ని వైదొలగవలసిందిగా జోర్డాన్ కోరబోదని కూడా ఆయన స్పష్టం చేశాడు.

జోర్డాన్ ప్రభుత్వం తన సైనిక విభాగాన్ని సువిస్తృతం చేయదలుస్తున్నదనీ అందుకై అమెరికానుండి బ్రిటన్ నుండి సాయాన్ని అర్థించగలదనీ కూడా హుస్సేన్ రాజు అన్నాడు.

పాకిస్తాన్‌కు అమెరికా జెట్ బాంబర్ల సప్లయి

భారత ప్రభుత్వ అభిప్రాయాలు అమెరికాకు తెలుపబడినాయట

న్యూఢిల్లీ, ఆగస్టు 22

పాకిస్తాన్‌కు అమెరికా జెట్ బాంబర్లను సరఫరా చేయడానికి ఒప్పందం కుదిరినదనే వార్తపై భారతప్రభుత్వం తన అభిప్రాయాల్ని అమెరికా ప్రభుత్వానికి తెలియజేసిందని ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ నేడులోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ప్రధాని మరో ఉప ప్రశ్నకు జవాబిస్తూ పాకిస్తాన్‌కు అనేక మిలటరీ కేంద్రాలు విమాన స్థావరాలు ఉన్నవనీ, అందు వేటిని విదేశీ అధికారులు నిర్వహిస్తున్నారో తాను చెప్పలేననీ అన్నాడు.

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్ల అదృశ్యము

దిగువ చూపబడిన డాక్యుమెంట్లు గుర్తింపబడిన స్టేషనులయందు పోయినట్లు తెలియ వచ్చినది. కావున అట్టివాటిని ప్రజలు మోసముచే ఉపయోగించ కూడదని తెలుపనైనది

(1) బొంబాయి వి.టి- లోకల్ "పెయిడ్" పార్సిల్ వేబిల్ బుక్ నెం. 7581 నుండి ఫోలియో నెంబర్లు 52 నుండి 74 వరకుగల మొత్తము మూడు ఫాయిల్స్ బుక్ నెం. 6361 నుండి ఫోలియో నెంబర్లు. 47 నుండి 100 వరకుగల రసీదు ఫోలియో. (2) భూసావల్-డబ్ల్యు రసీదు బుక్ నెంబర్లు. 200601 నుండి 200650 ఫోలియోలు 1 నుండి 50 వరకుగల పూర్తి పుస్తకము. (3) కట్ని:- క్లోక్‌రూమ్ టికెట్ బుక్ నెం. 1959 నుండి ఫోలియో నెం. 97 యొక్క రసీదు మరియు రికార్డు ఫాయిల్. (4) వాడి బిందర్:- లోకల్ "టుపే" ఇన్‌వాయిస్ బుక్ నెంబర్లు. 82901 నుండి 83000 వరకుగల ఫోలియో నెం. 82949 యొక్క పూర్తిఫాయిల్స్. (5) కైలారస్:- లోకల్ "పెయిడ్" ఇన్‌వాయిస్ బుక్ నెం 3787/1 నుండి ఫోలియో నెం. 1 యొక్క పూర్తి ఫాయిల్స్ రసీదు బుక్ నెం. 3787/100నుండి ఫోలియో నెం. 100 యొక్క పూర్తి ఫాయిల్స్. రసీదు బుక్ నెం. 3788/1 నుండి ఫోలియో నెం. 1 యొక్క పూర్తిఫాయిల్స్: (6) భూపాల్:- ఇన్‌వాయిస్ రసీదు ఫారిన్ "పెయిడ్" కన్‌సయిన్‌మెంటు బుక్ నెం. 326 పూర్తి ఖాళీ పుస్తకము: ఇన్‌వాయిస్ మరియు రసీదు. ఫారిన్ "టుపే" కన్‌సయిన్‌మెంటు బుక్ నెం. 7429 పూర్తి ఖాళీ పుస్తకము.

సెలక్టుకమిటీకిభూమి పరిమితిబిల్లు

మంత్రి ప్రతిపాదనకు శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 22

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కమతాల బిల్లును సంయుక్తకమిటీకి నివేదించాలనే రెవిన్యూ మంత్రి ప్రతిపాదనను శాసనమండలి నేడు ఆమోదించినది. శాసన సభ నిన్ననే ఆమోదించడం పాఠకులకు విదితమే.

అంతకు ముందు జరిగిన చర్చలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు పరిమితి చాల ఎక్కువనీ, దానివలన బీదలకు పంచడానికి అదనపు భూమి ఏమీ మిగలదనీ విమర్శించారు. ఒక్క వ్యవసాయ ఆదాయంపైనే పరిమితిని నిర్ణయించడం అన్యాయమని కాంగ్రెసు సభ్యులన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటరావు చర్చకు సమాధానమిస్తూ సెలక్టు కమిటీ సభ్యులు బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి రాష్ట్రంలో పర్యటించడం సాధ్యపడదని అన్నారు. అయితే కొన్ని ప్రాంతాలలో పర్యటించే ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానన్నారు. ఒక ప్రతిపక్ష సభ్యుడీ సూచన చేశారు.

82 గురు సభ్యులుండే సంయుక్త సెలక్టు కమిటీకి శాసన మండలి నుండి ఈ క్రింది 8 మంది సభ్యులు ఎన్నికైనారు. శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, కె. రఘోత్తమరెడ్డి, ఎర్రం సత్యనారాయణ, ఎం. సుబ్బారెడ్డి గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు, ఆరుట్లలక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు బాపనయ్య. శాసనసభ24గురుసభ్యుల్ని ఎన్నుకొంది.

హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వంచే సుప్రీంకోర్టుకు అపీలు

శ్రీ కళా వెంకటరావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 22

మద్రాసు ఎస్టేట్ భూముల (శిస్తు తగ్గింపు) చట్టంపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అపీలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు శాసనమండలిలో శ్రీ అవసరాల రామారావు (జనసంఘం) అడిగిన అవ్యవధి ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

మునిసిపల్ కార్మిక సమ్మె విరమణ

డిమాండ్లలో ఏడింట నాల్గింటికి ఉభయ కార్పొరేషన్ల ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 22

రు. 6 నగర భత్యాన్ని చెల్లించటం, తక్కువ ఉద్యోగులందరికీ క్రెస్ యివ్వడం, ప్రభుత్వ గజిట్ ప్రకారం సెలవులు, వర్గీకరణ అనే పనివారల సంఘాల నాల్గు డిమాండ్లను (మొత్తం డిమాండ్లు ఏడు) హైదరాబాద్. సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లు ఆమోదించడంతో సోమవారం నుండి సమ్మెచేయడానికి నోటీసులు యిచ్చిన 7,000 మంది పనివారుసమ్మె నోటీసుల్ని ఉపసంహరించుకొనడానికి సమ్మతించారు.

పే కమిటీ పరిశీలన

వేతనాల స్కేల్సు పునఃపరిశీలన మున్నగు యితర డిమాండ్లువిషయమై స్థానిక సంస్థల పనివారల వేతనాల వ్యవహారాన్నికూడ ప్రభుత్వం నియమించిన పే కమిటీ పరిశీలిస్తుందని పేర్కొనబడింది.

ఇండో-పాక్ ప్రధానుల సమావేశం

ఢిల్లీలో సెప్టెంబరు 9,10 తేదీల్లో

కరాచీ, ఆగస్టు 22

పరిహరించు సమస్యలపై ఇండియా-పాకిస్థాన్ ప్రధానుల సమావేశం మునుపు అనుకున్న తేదీకన్న ఒకరోజు ముందుగా అంటే సెప్టెంబరు 9,10 తేదీల్లో న్యూఢిల్లీలో జరుగుతుందని యీవేళ కరాచీలో ప్రకటింపబడింది.

పాకిస్థాన్ ప్రధాని కోరిక ప్రకారం యీ మార్పు కావించ బడిందట. నూన్ సెప్టెంబర్ 9 వ తేదీకే ఢిల్లీ వస్తారని నేడు ఢిల్లీలోకూడ ప్రకటించ బడింది. చర్చలు ముగిసిన మరునాడు నూన్ ఢిల్లీనుండి కరాచీకివెళ్ళిపోతారు.

.....

శ్రీ కళా వెంకటరావు కమ్యూనిస్టా ?

హైదరాబాద్, ఆగస్టు 22

అవిభక్త మద్రాసు రాష్ట్రంలో జమీందారీ రద్దుబిల్లును తెచ్చినప్పుడు తనను కమ్యూనిస్టు అని 1946లో కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి కొందరు ఫిర్యాదు చేశారని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు శాసన మండలిలో వెల్లడించారు.

రష్యాలో పర్యటించాలని తాను వాంఛిస్తున్నాననీ అయితే తన జీవిత కాలంలో అది నెరవేరుతుందో లేదో తెలియడంలేదనీకూడ మరో సందర్భంలో శ్రీ కళా అన్నారు.

ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులకు చెప్పారుకూడా.

రాజీ చర్చలు ఫలించిన కారణంగా 27వ తేదీ నుండి ప్రారంభం కావలసిఉన్న కార్మికసమ్మె విరమించబడింది. (వివరాలు 2వ పేజీలో)

నోటీసు

సికింద్రాబాదు, రెజిమెంటల్ బజారులో నెం. 5641 రు ఇంటిలో కాపురమున్న శ్రీ అరువాదుల భూమయ్యగారి కుమారుడు వీరయ్య, సికింద్రాబాదు రెజిమెంటల్ బజారులో హుస్సేన్‌అలీ వీధి యందుగల మునిసిపల్ నెం. 5351&5321లు గల భవనములను వాకిట్లయింట్ అయిన ఏ. జగన్నాథంగారి భార్య శ్రీమతి ఏ. అన్నపూర్ణగారికి అమ్ముటకు అంగీకరించివారని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

గనుక ఏ వ్యక్తికి గాని సదరు భవనముల యందు ఎట్టి హక్కుగాని, పట్టాగాని, కాకట్టు గాని లేక దానమువల్ల గాని లేక మఱియే ఇతర కారణమువల్ల గాని హక్కుకలిగి యున్నయెడల అట్టివారందరు అమ్మకపు దస్తావేజు పూర్తిగాక మునుపు ఈ నోటీసు వెలువడిన ఏడు రోజులలోపలనాతో సంప్రదించి వారి హక్కులను ఋజువు పరుచుకొనవలెను. గడువుకాలము పూర్తి అయిన పిదప సదరు అమ్మకము అమలు జరుపబడును. తరువాత వచ్చిన అభ్యంతరములు పనియుచెల్లవేరవు.

పి. హనుమంతరావు
నాయుడు
బి. ఏ, యల్. యల్. బి.
అడ్వొకేట్,
8-1-356, శివాజీనగర్,
సికింద్రాబాద్.

16 వ సంయుక్త వారము

నేడేచూడండి!!
రాజనందిని
N.T.రామారావు...అంజలి...రేలంగి.గుమ్మడి
డైరెక్షన్ వేదాంతంరాఘవయ్య S.N.H.P.పిక్చర్స్

రీగల్ హైదరాబాద్. సెలెక్ట్ బొల్లారం.
టాకీస్ హనుమకొండ. రంజిత్‌టాకీస్ రాయ్‌చూర్.
నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నటభూషణులు:- శ్రీ శ్రీ.
అమర్ టాకీస్ - చిలకలగూడ.
నేడు 3 ఆటలు:- 3-0, 6-30 మరియు 9-30 గం॥
తదుపరి మార్పు: కమల్ - హైద్రాబాద్.
పూర్ణా విడుదల.
[Cima]

విజయవంతమైన 6 వ సంయుక్తవారము

ప్రతివారు తమ కుటుంబములతో తప్పక చూడవలసిన చిత్రము.

ప్రభాపిక్చర్స్
ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దీపక్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
మరియు రామా టాకీస్ - వరంగల్.
ఆటల సమయములు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.
(CIMA)

విజయవంతమైన 6 వ సంయుక్తవారము.

ప్రజాభిమానము చూరగొన్న ఉత్తమ చిత్రము.

నేడే మీ కుటుంబములతో తప్పకచూడండి.

మెహతాబ్ ఫిలిమ్స్‌వారి
కభీ అంధేరా - కభీ ఉజాలా
తా॥ కిశోర్, నూతన్, శేఖర్, చిత్ర, లలితాపావర్, కె.ఎన్. సింగ్, యాఖుబ్, మదన్‌పురి, టున్‌టున్, ఛోటు, డూబే, కేసరి, హెలెన్, కుంకుం, రతి(క్రొత్తతార)
దిల్‌షాద్- హైద్రాబాద్. అజంతా- సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, మరియు 9-30 గం॥
[Cima] (జాగృతి ఫిలిమ్సు విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి
కుటుంబము లకు సాటిలేని ఉత్తమ కథావస్తువు.
ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.
శ్రీ ప్రొడక్షన్స్
మంచి మనసుకు మంచి రోజులు
[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.
ఒకే వ్యాయము:
సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
మరియు: మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.
(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for theGolkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A. P)